18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
గురువారం | 3 ఏప్రిల్ 2025 | పేజీలు 11



# సూర్యప్రభ వాహనంపై కోదండరాముడి కటాక్షం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు బుధవారం ఉదయం 8 గంటలకు స్వామివారు సూర్యప్రభ వాహనంపై దేదీప్యమానంగా ప్రకాశించారు. ఆలయ నాలుగు మాడ వీధుల్లో వాహన సేవ వైభవంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. సూర్యుడు తేజోనిధి. సకలరోగ నివారకుడు. ప్రకృతికి చైతన్యప్రదాత. వర్షాలు, వాటివల్ల పెరిగే సస్యాలు, చంద్రుడు, అతని వల్ల పెరిగే ఔషధాలు మొదలైనవన్నీ సూర్యతేజం వల్లనే వెలుగొందుతున్నాయి. అనంతరం ఉదయం 10.30 నుండి

మిగతా 8లో

# మామూళ్ల మత్తు మందు




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఔషధ నియంత్రాధికారులు నిద్దరోతున్నారు. చుట్టూ దోపిడీ జరుగుతున్నా ఏం తెలియనట్టే వ్యవహరిస్తున్నారు. కళ్లెదుట దోపిడీ సాగుతున్నా కళ్లప్పగించి చూస్తున్నారు. మామూళ్ల మత్తులో జోగుతూ మనకెందు కొచ్చిందని వదిలేస్తున్నారు. ఉమ్మడి తిరుపతి జిల్లాలో ఏడాదికి సుమారు కోట్ల రూపాయల పైనే మామూళ్లు వసూళ్లు చేస్తున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఆపరేషన్ గరుడలో భాగంగా తిరుపతి జిల్లా వ్యాప్తంగా చిన్నచిన్న కేసులే నమోదు చేస్తారు. ఉన్నతాధికారులకు తూతూ మంత్రపు నివేదికలు పంపి చేతులు దులుపుకుంటారు.

- మామూళ్ల మత్తులో అధికారులు
- తిరుపతి జిల్లాలో 2,600 షాపులు
- ఏడాదికి సుమారు రూ.4కోట్లు వసూళ్లు
- ప్రతి దానికి ఒక రేటు నిర్ణయం
- తూతూ మంత్రంగా తనిఖీలు
- ఆపరేషన్ 'గరుడ' అంతంత మాత్రమే
- కన్నెత్తి చూడని "డ్రగ్స్"యంత్రాంగం
- ఇష్టానుసారంగా వ్యాపారుల దోపిడీ
- మోసపోతున్న వినియోగదారులు

**మందుల ధరలు బాదుడే.. బాదుడు..** ప్రస్తుతం మనిషికి ఔషదం అనేది నిత్యానవరంగా మారింది ప్రతి ఇంటిలోనూ నెలకు వచ్చిన ఆదాయంలో కొంత డబ్బులు మందులకు మాత్రలకు కేటాయిస్తారు రాష్ట్రవ్యాప్తంగా 'అవరేషన్ గరుడ' పేరుతో విజిలెన్స్ అండ్ ఎన్‌పోర్మెంట్, డ్రగ్స్, ఈగర్, పోలీసు తదితర అధికారుల

మిగతా 8లో



# ప్రభుత్వ భూములతో చీకటి వ్యాపారాలు

## కోట్లు సంపాదన.. సమగ్ర విచారణ చేయండి




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం టు వీలర్ యజమాని అక్రమాలు రోజు రోజుకు పుంకాలు పుంకాలుగా బయట పడుతున్నాయి. టూ వీలర్ వ్యాపారి వెంకటగిరి నియోజవర్గం నుండి వలస వచ్చి శ్రీకాళహస్తి పట్టణంలో తప్పుడు పనులు. బోగస్ పనులు చేసి స్థిరపడ్డాడు. ఏపార్టీ అధికారంలో ఉంటే ఆ ప్రజా ప్రతినిధులకు చీకటి వ్యాపారాలు నేర్పించి ధనార్జనే ధ్యేయంగా డబ్బులు సంపాదించారు. ఇతను చట్టపరంగా ఏ భూములు కొనుగోలు చెయ్యడు.. చెయ్యబోడు., సెటిల్మెంటు భూములతో వ్యాపారం చేస్తే డబ్బులు పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్ట వలసి వస్తుంది. ప్రభుత్వ భూములతో అయితే అరా కోర మామూలు సరిపుచ్చు కోవచ్చు. కోట్ల రూపాయలు సంపాదించవచ్చని

మిగతా 2లో

# ఉపాధి హామీ పథకం పనులపై దృష్టి సారించండి

**భూగర్భ జలాల సంరక్షణకు చేపడుతున్న ఫారం ఫాండ్ నిర్మాణంపై రైతులకు అవగాహన కల్పించండి**

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనుల పురోగతిలో ఏపీడీలు, ఏపీఓలు పూర్తి స్థాయిలో నిమగ్నమై పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనుల పురోగతిపై ఏపీఓలు, ఏపీడీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు.ప్రధానంగా భూగర్భ జలాల పెంపునకు చేపట్టిన ఫారం ఫాండ్ నిర్మాణంపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలని తెలిపారు రైతులకు వీటినిర్మాణంపై అవగాహన పెంచాలని ఆదేశించారు.

ప్రతి మండలంలో మోడల్ ఫారం ఫండ్ నిర్మాణం చేపట్టాలన్నారు.తద్వారా రైతులకు పూర్తిగా అవగాహన కల్పించేందుకు ఎక్కువ అవకాశాలు కలవన్నారు. ఫారం ఫాండ్ నిర్మాణాలను నాణ్యతతో చేపట్టాలని మేడ్స్,టెక్నికల్ అసిస్టెంట్లు, ఇతర సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేసి రైతులకు ఉపయోగపడేలా ఫారం ఫాంట్‌లోను పెద్ద ఎత్తున నిర్మాణాలు జరగాలన్నారు. తద్వారా భూగర్భ జలాల పెంపునకు ఎక్కువ అవకాశాలు కలవని తెలిపారు. ఈ లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు గ్రామసభల నిర్వహణకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని నిర్దిష్ట లక్ష్యంతో ముందుకెళ్లాలని అందుకు అందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి రవికుమార్, ఏపీఓలు, ఏపీఓలు పాల్గొన్నారు.



## సొంత నిధులతో విద్యార్థికి

# బ్యాటరీ మోటార్ సైకిల్‌ను అందచేసిన కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి అర్బన్, మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల భవిత కేంద్రం నందు వడ్లమూడి రమేష్ సెరిబ్రల్ పాలసీ విద్యార్థి విభిన్న ప్రతిభావంతులైనప్పటికీ నాలుగో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సమగ్ర శిక్ష తిరుపతి వారి సహకారంతో చదువుతూ రాష్ట్రంలో క్విజ్ కాంపిటీషన్లో హైదరాబాద్‌ప్రిలిమ్స్‌లో రూ.10వేలు నగదు బహుమతి పొంది, అదే విధంగా బెంగళూరులో జరిగిన జాతీయస్థాయి పోటీలలోమొదటి బహుమతి పొంది తిరుపతి జిల్లాకు ఆదర్శంగా నిలిచారు. సదరు విద్యార్థిని అభినందిస్తూ గతంలో కలెక్టర్ ప్రకటించిన విధంగా తన సొంత నిధుల నుండి రూ.50వేలు విలువ కలిగిన బ్యాటరీ మోటార్ సైకిల్‌ను బుధవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నరసింహ యాదవ్‌ను సత్కరించిన శాప్ చైర్మన్



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన నరసింహ యాదవ్‌ను రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడు మహారాజా టోపీతో పాటు శాలువతో ఘనంగా సత్కరించారు. బుధవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్‌గా నరసింహ యాదవ్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఆయనను పలువురు మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, బీసీ సంఘాల నేతలు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## గంజాయి విక్రయ్తురీ ఇంటి దొంగ (పోలీస్) అరెస్ట్



**గూడూరు, మేజర్‌న్యూస్:** రెండవ పట్టణ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను రెండవ పట్టణ పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపారు. పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కొద్ది రోజులుగా రైలులో విధులు నిర్వహిస్తున్న సమయంలో దొరికిన గంజాయిని గాంధినగర్ నివాసి సునీల్‌తో విక్రయిం చేయిస్తున్నట్లు తెలిపారు. పక్కా సమాచారంతో నిందితులను పట్టుకోగా వారి నుంచి ఐదు కేజిలు గంజాయి, స్కూటీ, రెండు సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు సిఐ శ్రీనివాస్ తెలిపారు.

## ఆటిజంపై అవగాహన సదస్సు

**గూడూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పాలిచెర్లవారి పాళెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నతపాఠశాలలో బుధవారం ఆటిజంపై అవగాహన సదస్సు నిర్వహించారు. స్పెషల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ మాట్లాడుతూ చిన్నతనంలోనే ఆటిజం లక్షణాలు గుర్తిస్తే నివారణ సులభమే అన్నారు. స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పి.సురేంద్ర ఆటిజం లక్షణాలు, పర్యవసానాలు గురించి వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్ర, మంజుశ్రీ, మాధవయ్య, సుగుణ, మస్తాన్, కామేశ్వరి, ఆదిలక్ష్మి , నాగభూషణమ్మతో పాటు విద్యా కమిటీ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.




## మెకోస్డియా గోడపత్రిక ఆవిష్కరణ

**కోట, మేజర్‌న్యూస్:** కోట మండలం విద్యానగర్ ఎన్.బి.కె.ఆర్. ఇంజనీరింగ్ కళాశాలలో , మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ స్థాయి పేపర్ ప్రెజెంటేషన్ పోటీ "మేక్సడియా 25కె" ఏప్రిల్ 25న నిర్వహించబడుతుందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి విజయ్ కుమార్ రెడ్డి తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో వివిధరాష్ట్రాల నుండి ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి. విజయకుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పేపర్ ప్రెజెంటేషన్ మాత్రమే కాకుండా క్విజ్, ప్రదర్శనలు, ఇతరసాంకేతిక ఈవెంట్స్ నిర్వహించబడతాయి. విభాగాధిపతి డాక్టర్ సిహెచ్‌ఆర్.విక్రమ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను ప్రదర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్ బి.మధుసూదన్ రెడ్డి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నరసింహ యాదవ్‌కు ఘన సన్మానం

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన నరసింహ యాదవ్‌ను పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు కలసి శాలువులతో ఘనంగా సత్కరించారు. బుధవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నరసింహ యాదవ్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టారు. ఆయనను తిరుపతికి చెందిన టిడిపి బీసీ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి జగన్నాథం, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంపురి భాస్కర్ యాదవ్‌లు శాలువులతో ఘనంగా సత్కరించారు. వీరితో పాటు తిరుపతికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు బీసీ సంఘాల ప్రతినిధులు ఆయనను సాలువులతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.




# ప్రభుత్వ భూములతో చీకటి వ్యాపారాలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ భూములపై వ్యామోహం పెంచుకున్నాడు. ఇతను ప్రజా ప్రతినిధులు. రాజకీయ నాయకులు. రెవెన్యూ అధికారులు పగలు కాదు. ఆఫీసు సమయాలలో కాదు. చీకటి పడిన తర్వాత చీకటి వ్యాపారాలు చేస్తూ. ప్రభుత్వ రెవెన్యూ రికార్డులలో నోషనల్ ఖాతాలు చెరువులు, గుంట పోరం బోకు భూములు. కాలువ పోరంబోకు భూములు. రోడ్డు పోరంబోకు భూములు గుర్తించి వ్యాపారాలు మొదలు పెడతాడు. టూ వీలర్ వ్యాపారం అడ్డుగా పెట్టుకుని చీకటి వ్యాపారాలు కొన సాగిస్తున్నారు. ఇతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. తొట్టంబేడు మండలం తొట్టంబేడు రెవెన్యూ అధికారులు తొట్టంబేడు రెవెన్యూ సర్వే నెంబర్ 89/1 గుంట పోరంబోకు భూమిలో హెచ్చరిక బోర్డు నాటితే రాత్రికి రాత్రి బోర్డు దొంగిలించి మాయం చేసిన ఘనుడు. అదే విధంగా శ్రీకాళహస్తి పట్టణం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ముందర సర్వే నెంబర్ 42 /1 కాలువ పోరంబోకు భూమి మూడు గంటలు. 30 సెంట్లు దొంగ రికార్డులు సృష్టించి రిజిస్టర్ చేసుకుని ఇతరులకు రిజిస్టర్ చేయడం జరిగింది. ఆ తర్వాత రెవెన్యూ అధికారులు ఆ సర్వే నెంబర్ నోషనల్ ఖాతాగా మార్చడం జరిగింది. ఇతను డబ్బులు సొమ్ము చేసుకున్నాడు. కొనుగోలు చేసిన వారు అల్లాడుతున్నారు. ఇదే విధంగా శ్రీకాళహస్తి మండలం. తొట్టంబేడు మండలం పలు రెవిన్యూలలో అక్రమాలు దందాలు చేసి చీకటి వ్యాపారాలు చేసి కోట్ల రూపాయలు దండు కొని ఉన్నాడు. ఇతనపై శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. తిరుపతి జిల్లా కలెక్టర్. శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ అధికారి భాను ప్రకాశ్ రెడ్డి. తొట్టంబేడు తహసిల్దర్ యు మధుసూదన్ రావు. సమగ్ర విచారణ జరిపి ఇతనపై ల్యాండ్ గాబ్లింగ్ కేసు నమోదు చేయాలని సంబంధిత ప్రాంత పేద ప్రజలు కోరుతున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రభుత్వ భూములతో ఈ వ్యాపారం చేసి కోట్ల రూపాయలు సంపాదించిన ఘనులు సుమారు 50 మంది ఉన్నారు. వారిపై సమగ్ర విచారణ జరిపి శ్రీకాళహస్తి నియోజకవర్గంని కాపాడాలని సంబంధింత గ్రామాలు ప్రజలు కోరుతున్నారు.



## అదానీ పౌండేషన్‌చే డ్రిప్ ఇరిగేషన్ మోటార్ల పంపిణీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** రైతులకు ఆధునిక సాగు పద్ధతులు అందించడం మా బాధ్యత" అని కెఎఫ్‌పిసిఎల్ సిఇఓ డైరెక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. తమ సంస్థ వ్యవసాయ రంగంలో రైతులకు ఆధునిక పరిష్కారాలను అందించేందుకు కట్టుబడి ఉందని, సుస్థిర వ్యవసాయ విధానాల ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చిన ఆదాని ఫౌండేషన్, ఆదాని కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు 10 డ్రిప్ ఇరిగేషన్ మోటార్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొని, ఆధునిక సాగు విధానాలను ప్రోత్సహించి సహాయసహకారాలు అందిస్తున్నందుకు రెఫ్‌పిసిఎల్‌కు మరియు అదానీ ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో అదాని ఫౌండేషన్ బాధ్యులు సీనియర్ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ రమేష్ బాబు సర్పంచ్ సుబ్రహ్మణ్యం, షఫీ, సాయినాథ్, నవీన్, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.




## సిమెంటు రోడ్ల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆదిమూలం

**సత్యవేడు మేజర్‌న్యూస్:** టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భర్త కోల్పోయిన వితంతువులకు నెల రోజుల్లోనే పింఛన్ మంజూరుకు శ్రీకారం చుట్టినట్టు తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గుర్తు చేశారు. బుధవారం ఆయన స్థానిక టిడిపి నేతలతో కలిసి మండల పరిధిలోని దాసుకుప్పం, సత్యవేడు ప్రాంతాల్లో పూర్తయిన పలు సిమెంట్ రోడ్లకు,పశువుల షెడ్లకు ప్రారంభోత్సవం చేశారు. ముఖ్య అతిథులుగా టిడిపి జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సుందర రామిరెడ్డి,మాజీ మండల అధ్యక్షులు పరమశివం, లోకయ్య రెడ్డి, ఎస్సై రామస్వామి, ఎంపీడీవో చంద్రశేఖర్,ఇంచార్జ్ తహసిల్దార్ రాజశేఖర్, ఎంఈఓ రవి తదితరులు హాజరయ్యారు. దాసుకుప్పంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆది మూలం మాట్లాడుతూ ప్రభుత్వం త్వరలోనే ఏటీఎం తరహాలో రేషన్ కార్డులు ఇస్తుందన్నారు. ఇందుకు సంబంధించిన కసరత్తు పౌర సరఫరాల శాఖ ఇప్పటికే పూర్తిచేసి నట్టు ఆయన చెప్పారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో స్మశానానికి రోడ్లు, తాగునీటి వసతిని మెరుగుపరచడం, వాటర్ ట్యాంకు లు ఏర్పాటు వంటి వాటిపై అధికారులు దృష్టి సారించాలన్నారు. తదనంతరం దాసుకుప్పం ఎస్టీ కాలనీలో రూ.15లక్షలతో నిర్మించిన ఐదు సిమెంట్ రోడ్లకు,5 లక్షల రూపాయలతో నిర్మించిన స్మశాన రోడ్డుకు ఎమ్మెల్యే ఆదిమూలం పూజలు నిర్వహించి ప్రారంభోత్సవం చేశారు. అలాగే భజనకుడి వీధిలో దాదాపు రెండు లక్షల 30వేల రూపాయలు వ్యయంతో నిర్మించిన పశువుల షెడ్డును ప్రారంభించారు. అనంతరం సత్యవేడు పట్టణం పోలీస్ క్వార్టర్స్, కోటమిట్ట, జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల వినాయక నగర్ తదితర ప్రాంతాల్లో 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు రిబ్బన్‌కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏఈ ఇబ్రహీం ఖాన్, టిడిపి నాయకులు శశిమోహన్ నాయుడు, మురళి(చికెన్ చిన్న), నారాయణ, శోభ హేమభూషణం, రమణ, ప్రభాకర్ రెడ్డి, జగన్నాథ రెడ్డి, జనసేన నాయకుడు బాలమురళీకృష్ణ, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## స్మశాన రహదారి నిర్మాణానికి సహకరించండి

### ఎమ్మెల్యేకు ఆరూరు గ్రామస్థుల వినతి

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మనిషి చనిపోయిన ప్రతిసారి స్మశానానికి వెళ్లాలంటే నరకం చూస్తున్నామని కనికరించి స్మశాన రహదారి నిర్మాణం చేపట్టాలని ఆరూరు గ్రామస్తులు గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ డేలో స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు ఆరూరు భార్గవి, ఆరూరు గిరిబాబు నాయుడు, స్థానిక సర్పంచ్ కాకి చెంగమ్మ, ఏడుకొండలు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. ఆక్రమణలతో రహదారి కుచించుకుపోయి మనిషి చనిపోయిన ప్రతిసారి స్మశానానికి వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సర్వే జరిపించి రాకపోకలకు అణువుగా స్మశాన రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని తహసిల్దార్ సతీష్ కుమార్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు.



## పర్యావరణాన్ని సంరక్షించుకుందాం

**వాకాడు, మేజర్‌న్యూస్:** పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని హెచ్‌ఎం మీనాకుమారి పేర్కొన్నారు. చిట్టమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన లవింగ్ స్కౌట్స్ విద్యార్థులు బుధవారం వాకాడు మండలం ఓడపాళెం సముద్ర తీరంలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు సముద్ర పరిసరాలను శుభ్రం చేసి, వ్యక్తిగత పరిశుభ్రతపై మత్స్యకార మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ భరతమహిపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## యువతి అనుమానాస్పద మృతి

**వి.కోట, మేజర్‌న్యూస్:** మండలంలో ఓ యువతి అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే కృష్ణాపురం గ్రామపంచాయతీ కుమ్మరమడుగు ఆ గ్రామానికి చెందిన కృష్ణప్ప కుమార్తెను కర్ణాటక రాష్ట్రానికి ఇచ్చే వివాహం చేశారు. ముగ్గురు పిల్లలు సొంత గ్రామంలోని తల్లి వద్ద పిల్లలు ఉన్నారు పుష్ప కుమార్తె పల్లవి వయసు 15 సంవత్సరాలు పచార్మాకురుపల్లి గ్రామం అగ్గార్లబండ వద్ద మామిడి తోపులు మామిడి చెట్టుకు వేలాడుతోంది అదే గ్రామానికి చెందిన పలువురు పశువులు కాపర్లు విషయం తెలుసుకుని పోలీసులకు సమాచారం చేరవేశారు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## శివయ్య సేవలో సంగీత దర్శకుడు కోటి



**శ్రీకాళహస్తి అర్బన్ మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు తెలుగు సినిమా సంగీత దర్శకుడు కోటి కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేసి జ్ఞానప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, వేద పండితులు పాల్గొన్నారు.

## ఆటిజం ఒక వ్యాధి కాదు నాడీ అభివృద్ధి స్థితి మాత్రమే

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** ఆటిజం ఒక వ్యాధి కాదని,నాడీ అభివృద్ధి స్థితి మాత్రమే అని సత్యవేడు భవిత ఐఈఆర్టి దివ్యకుమారి అన్నారు. బుధవారం మండల పరిధిలోని నరసరాజు అగ్రహారం ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం ఘనంగా జరిగింది. ఐఇఆర్టి దివ్యకుమారి మాట్లాడుతూ ఆటిజం ఉన్నవారు సంతృప్తికరమైన జీవితాలను గడపగలరన్నారు. ఆటిస్టిక్ వ్యక్తులలో కొందరు మాట్లాడితే మరి కొందరు మౌఖికంగా ఉంటానన్నారు. ఇంకొందరు మేధో వైకల్యాలు ఉంటుందన్నారు. ఆటజం ఉన్న చాలా మంది వ్యక్తులు వారి జీవన నాణ్యతను ప్రభావితం చేసే ఇతర వైద్య,ప్రవర్తన, మానసిక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే అవకాశాలు ఉందన్నారు. ముఖ్యంగా ఆటిజం 2, 3 సంవత్సరాల వయస్సులో సంకేతాలు కనిపిస్తాయన్నారు. ప్రస్తుత రోగనిర్ధారణ మార్గదర్శకాలు ఏఎస్డి నిర్ధారణను మూడు స్థాయిలుగా ఉంటుందని ఆమె వివరించారు. అయితే ఆటిజం జన్యుపరంగా బలంగా ఉంటుందన్నారు. పైగా ఆటిజంతో బాధపడుతున్న వ్యక్తి కుటుంబ సభ్యులకు కూడా ఆటిస్టిక్ లక్షణాలు ఎక్కువగా ఉంటుందన్నారు. ఒకేలాంటి కవలలు ఆటిజం బారిన పడినప్పుడు, మరొక కవల కూడా ప్రభావితమయ్యే అవకాశం చాలా ఎక్కువగా ఉండొచ్చని కవలల అధ్యయనాలు సూచిస్తున్నట్టు చెప్పారు. తదనంతరం పలువురు ఆటిజం పిల్లలకు ఐఈఆర్టి వెంకటరత్నం బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు రజిని, ప్రత్యేక ప్రతిభావంతులు పాల్గొన్నారు.



## ప్రజాసమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం పని చేస్తోంది

### ప్రతి యాక్షన్‌కు రియాక్షన్ ఉంటుంది.. గుర్తెరిగి నడుచు కోవాలి
### గ్రీవెన్స్‌లో గూడూరు ఎమ్మెల్యే పాశిం

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేస్తోందని గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం కుమార్ తెలిపారు. బుధవారం చిట్టమూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఎంపీడీఓ మనోహర్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పనిచేస్తున్నామన్న ఎమ్మెల్యే ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. పెంచిన పింఛన్ 4వేల రూపాయలు, ఉచిత గ్యాస్‌ను ఇప్పటికే పంపిణీ చేస్తున్నామన్నారు. వచ్చే నెల నుండి తల్లికి వందనం ద్వారా ప్రతి బిడ్డకు 15 వేల రూపాయలు నగదును తల్లుల అకౌంట్‌కు జమ చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 8వేలకు పైగా పక్కా గృహాల నిర్మాణానికి గాను లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్ల పంపిణీ ప్రక్రియను ప్రారంభించనునట్లు చెప్పారు. ఒక చిట్టమూరు మండలంలో 4.50 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టామన్నారు. అవసరమైన చోట మరిన్ని సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు.100 కుట్టు మిషన్ల గాను మండలంలో 500 అప్లికేషన్ రాగా అదనంగా మరో 50 కుట్టుమిషన్లను ఇవ్వనున్నట్టు కూడా చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో, చిత్తశుద్ధితో పనిచేయాలని ప్రతి యాక్షన్‌కు ప్రజల నుండి రియాక్షన్ ఎదురవుతుందన్న విషయాన్ని నాయకులు గుర్తించుకుని నడుచుకోవాలని సూచించారు. గతంలో నియోజకవర్గ కేంద్రంలో శనివారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ప్రతి మండలంలో బుధవారం నిర్వహించనునట్లు తెలిపారు. ఆయా గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన పలువురు సమస్యలపై వినతి పత్రాలు సమర్పించారు. త్వరిత గతిన సమస్యలను పరిష్కరించా లని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సతీష్ కుమార్, వాకాడు వలయాధికారి హుస్సేన్ భాషా, హౌసింగ్, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్ డివిజన్, మండల స్థాయి అధికారులు, ఏపీఎం గున్నయ్య, అన్ని శాఖల అధికారులు, తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, మాజీ జడ్పిటిసి సభ్యురాలు దువ్వూరు భారతమ్మ, నాయకులు దువ్వూరు చిట్టిరెడ్డి, దువ్వూరు మస్తాన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య

**వాకాడు, మేజర్‌న్యూస్:**

మండలకేంద్రమైన వాకాడు బజారు వీధిలో కాపురం ఉంటున్న అమిర్తి జ్యోతి(38) అనే శ్రీకాకుళం జిల్లాకు చెందిన మహిళ బుధవారం పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు శ్రీకాకుళం జిల్లా కొత్తపట్నం మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన అవి ఎర్తి జ్యోతి, భర్త దిలీప్ గత 15 సంవంత్సరాలుగా వాకాడులో అద్దె ఇంట్లో కాపురం ఉంటున్నారు. వాకాడు పరిసర ప్రాంతాల్లో బేల్దారు పని చేసు కుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి భార్య భర్తల మధ్యకొంత మనస్పర్థలు కారణంగా జ్యోతి పురుగు మందుతాగింది. వాకాడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. బంధువుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టు మార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పజెప్పినట్లునట్లు ఎస్సై నాగబాబు తెలిపారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

**గూడూరు, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా ఓం సాయిరాం చారిటబుల్ ట్రస్ట్ ఆశ్రమంలో వృద్ధులకు, పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా గూడూరు నియోజకవర్గం పిఓసి కె.మోహన్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుండి పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలకు కట్టుబడి గూడూరు నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి ఎంతో కష్టపడుతున్నారని తెలిపారు. జనసేన నాయకులు, జన సైనికులు పార్టీ కోసం సమన్వయంతో పని చేస్తామని ఈ సందర్భంగా మోహన్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగార్జున, ఉప్పు సాయి,వంశీ కృష్ణ, చిల్లకూరు మండలం ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్, కార్తీక్ మరియు జన సైనికులు సనత్, రాకేష్, లతీఫ్, వసంత్, మనోజ్ పాల్గొన్నారు.



## గ్రామాల్లో అభివృద్ధి తెలుగుదేశం పాలనలోనే సాధ్యం : ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నపుడే గ్రామాల రూపు రేఖలు మారుతున్నాయని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం చిల్లకూరు మండలం తొణుకుమాల పంచాయతీలో నిర్మించిన సిమెంట్ రోడ్లు, గోకులం నిర్మాణాలు, మురుగు కాలువలు ప్రారంభోత్సవంతోపాటు పశువులకు తాగు నీటి సౌకర్యం కల్పించేందుకు తొట్టేల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాగుతూ గత ఐదు సంవత్సరాలు పడకేసిన పల్లె అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పటుతో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. పల్లె పండుగ కార్యక్రమం పేరుతో గ్రామాల రూపు రేఖలు మార్చే విధంగా సిమెంట్ రహదారులు, మురుగు కాలువలు నిర్మణం, రైతులకు మౌలిక వసతుల కల్పన చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చిత్త శుద్ధితో అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామం వద్ద నిర్మిస్తున్న సారమాల రహదారి కారణంగా గ్రామాల మధ్య దూరం పెరుగుతోందని తమ గ్రామం వద్ద అండర్‌పాస్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెంచలకోన దేవస్థానం ధర్మకర్తల మండలి మాజి ఛైర్మెన్ తానంకి నానాజి, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లురెడ్డి, ఎన్‌ఆర్‌ఇజిఎస్ ఎపిడి వరప్రసాద్, ఎపిఓ గిరి, తొణుకుమా లసర్పంచ్ త్రివిక్రమ్ భూపతి. ఉపసర్పంచ్ భాస్కర్, తెలుగుదేశం నాయకులు గుండాల లీలావతి, చిరంజీవి, సుప్రజ , రాజశేఖర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, లింగారెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, జానకిరామిరెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్ఆర్ రైస్ ఇండస్ట్రీ (రైస్ మిల్లు)ని సందర్శించిన ఎమ్మెల్యే దంపతులు

**- ఎమ్మెల్యే నెలవల దంపతులకు ఘన స్వాగతం పలికిన వేనాటి రాజా రెడ్డి కుటుంబ సభ్యులు**

**- అధునాతన పరికరాలతో నిర్మించిన రైస్ ఇండస్ట్రీ నిర్మించడంతో సంతోషం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే**



**తడ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కాదలూరు పంచాయతీ సమీపంలో కట్టవ గ్రామం వద్ద మాంబట్టు మాజీ ప్రెసిడెంట్ వేనాటి రాజారెడ్డి అధునాతమైన పరికరాలతో నిర్మించిన రైస్ ఇండస్ట్రీని (రైస్ మిల్లు) ను బుధవారం సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ – పార్ధసారథి దంపతులు విచ్చేసి సందర్శించారు. వీరికి వేనాటి రాజారెడ్డి కుటుంబ సభ్యులు స్వాగతం పలికి రైస్ మిల్ ఆవరణంలో పూజలు నిర్వహించి పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. వేనాటి రాజారెడ్డి వ్యాపార రంగంలో గాని, నలుగురికి



సహాయం చేసే విధానంలో గాని, తనదైన శైలిలో ముందుకు వెళుతు వేనాటి రాజారెడ్డికి ఆ దేవుని దయ, కృప వలన వ్యాపారంలో అభివృద్ధి చెందుతూ అంచల అంచలగా ఎదుగుతున్నారు. వేనాటి రాజారెడ్డి దంపతులకు ఒక కుమారుడు ఆయనే వేనాటి వాసు రెడ్డి ఆయన కూడా తండ్రికి తగ్గ తనయుడలా వ్యాపారంలో తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటూ వ్యాపారంలో తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు అయితే సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఎక్కడా లేని విధంగా ఆధునాతమైన పరికరాలతో ఈ రైస్ మిల్లును నిర్మించడంతో ఎమ్మెల్యే దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. వ్యాపార అభివృద్ధిలో వేనాటి రాజారెడ్డి కుటుంబ సభ్యులు అభివృద్ధి చెందాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిరుమూరు సుధాకర్ రెడ్డి, వేనాటి జనార్ధన్ రెడ్డి, కాదలూరు సర్పంచ్ రామ్మూర్తి, మాజీ సర్పంచ్ వేలూరు చంద్రయ్య, రామాపురం సర్పంచ్ టీకే శ్రీనివాసన్, టిడిపి నాయకులు పచ్చవ మాధవ నాయుడు, అలవల శ్రీనివాసులు, ఏజి కిషోర్, దువ్వూరు శ్యాంసుందర్ రెడ్డి, బొమ్మన పళని, బొమ్మన ఏకాంబరం, వల్లాం విజయమ్మ , కె చెంచు రామయ్య, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు వేనాటి రాజా రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత దిశగా చంద్రన్న ప్రభుత్వం అడుగులు వేస్తుంది

**: ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్**

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మహిళా సాధికారత దిశగా చంద్రన్న ప్రభుత్వం అడుగులు వేస్తుందని ప్రభుత్వ విప్ వివిఎం థామస్ అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలు కుట్టుమిషన్లు దరఖాస్తు చేసుకున్న 160 మందికి శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబుది అన్నారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న వారికి 80 శాతం పైన హాజరు శాతం ఉంటే వారికి ఉచితంగా కుట్టుమిషన్లు అందిస్తారన్నారు. ఈ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్‌తో పాటు వివిధ బ్యాంకుల ద్వారా లోన్లు పొందే అవకాశం ఉందన్నారు. మహిళలు ఆర్థికంగా సామాజిక ముందుండాలన్నారు. ప్రతి మహిళ లక్షాధికారి కావాలనే సీఎం ఆలోచన అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్ర మౌళి, ఏవో స్వరూప, ఈఓపీఆర్డి నాగరత్నమ్మ, ఏపీవో కవిత, మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, రాష్ట్ర రైతు కార్యవర్గ కార్యదర్శి మాదిరాజు జనార్దన్ రాజు, జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వరరావు రవి యాదవ్, సోమశేఖర్ యాదవ్, రవి రాజు, బీగాల రమేష్, మాదిరాజు మురళీకృష్ణ రాజు, డ్వాక్రా సంఘ మహిళలు బిజెపి నాయకులు యువరాజు, రాజశేఖర్ రాజేంద్ర జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్ మహిళలు పాల్గొన్నారు.



# జిల్లాలోనే పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ అగ్రస్థానం



**పలమనేరు మేజర్ న్యూస్:** 109 శాతంతో ప్రథమ స్థానంలో పలమనేరు, వ్యవసాయ మార్కెట్ కమిటీ నిలిచిందని పలమనేరు మార్కెట్ కమిటీ సెక్రటరీ వి. సంజీవ్ కుమార్ తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మార్కెటింగ్ శాఖ రూ :10.49 కోట్లు ఆదాయ లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయించింది. గత ఆర్థిక సంవత్సరం మార్చి 31వ తేదీతో ముగిసింది. మార్కెటింగ్ శాఖ రూ 8.59 కోట్ల ఆదాయాన్ని సమకూర్చి 82 శాతం ఆదాయ లక్ష్యాన్ని సాధించినట్లు మార్కెటింగ్ శాఖ ఏ.డి పరమేశ్వరన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో 10 వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉన్నాయి. పంట ఉత్పత్తుల నుంచి ఒక శాతం సెస్ తో పాటు గోదాములు, వాణిజ్య సముదాయముల నుంచి అద్దె రూపంలో కమిటీలకు ఆదాయం సమకూరుతుంది. పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ 109 శాతం ఆదాయాన్ని సాధించి జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఇందులో పుంగనూరు 102 శాతం, కుప్పం 101 శాతం ఆదాయాన్ని సమకూర్చగా మిగిలిన కమిటీలు ఆదాయ లక్ష్యాలను సాధించలేకపోయాయి. మొదటి స్థానంలో నిలిచిన పలమనేరు మార్కెట్ కమిటీ సెక్రటరీ వి. సంజీవ్ కుమార్ తోపాటు ఏఎంసీ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది కృషితో ఇంతటి విజయాన్ని సాధించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్ఞానంబ, శంకర్ రెడ్డి, లోకేష్, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన పాలకమండలి సభ్యులకు ఘన సన్మానం.

**కుప్పం, మేజర్‌న్యూస్ :** మూడు రాష్ట్రాల కూడలి ప్రాంత ప్రజల నుండి విశేష పూజలు అందుకుంటూ కుప్పం పట్టణంలో వెలిసిన శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ దేవాలయానికి నూతనంగా ఎన్నుకోబడుతున్న కమిటీ సభ్యులను స్థానిక టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. బుధవారం పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, డాక్టర్ సురేష్ బాబు ,మున్సిపల్ అధ్యక్షులు రాజ్ కుమార్, మనోహర్, ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని నమ్ముకుని శ్రమించిన తమను గుర్తించి, తిరుపతి గంగమ్మ ఆలయ కమిటీ సభ్యులుగా నియమించన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఇందుకు సహకరించిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నంకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అధినేత తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఆలయ కీర్తి ప్రతిష్టలు పెంచేలా తమ విధిని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




# శ్రీ వేంకటేశ్వర స్వామి సేవలో జియో చైర్మన్ ఆకాష్ అంబానీ

**తిరుమల మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి జియో చైర్మన్ ఆకాష్ అంబానీ దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండలంలో ఆకాశ్ అంబానీకి వేద పండితులు వేదశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. సంప్రదాయ వస్త్రధారణతో శ్రీవారిని దర్శించుకున్నారు. మెల్ వస్త్రం, పచ్చ కట్టులో శ్రీవారి దర్శించుకున్నారు ఆకాశ్ అంబానీ. శ్రీవారి దర్శనం అనంతరం తిరుమలలోని గో శాలకు చేరుకున్నారు. గోశాలలో గో మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతర గో మాతకు దాణా సమర్పణ చేశారు. గజ రాజుల వద్ద ఆశీర్వచనం తీసుకున్నారు ఆకాశ్ అంబానీ.







## ప్రజా దర్బార్‌లో వచ్చిన ఫిర్యాదులకు

# సత్వరమే పరిష్కారం

**- మేయర్, కమిషనర్**

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ కార్యాలయం లో "ప్రజాదర్బార్ " కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజల నుంచి నగర మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్ వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజా సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 40 ఫిర్యాదులు అందాయి. వీటిని సంబంధిత శాఖల అధికారులకు పంపారు. పీజీఆర్ఎస్ ద్వారా అందిన ప్రతి సమస్యపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేసి పరిష్కరించాలని, సంబంధిత నివేదికలను సకాలంలో సమర్పించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్వో డా. లోకేష్, ఎంఈ వెంకటరామిరెడ్డి, డీటీ నరేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## అప్పాచి పరిశ్రమను సందర్శించిన

# ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

**తడ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మాంబట్టు సెజ్ లోని అపాచీ పరిశ్రమను బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ్ శ్రీ అపాచీ ప్రతినిధులతో కలిసి సందర్శించారు. పరిశ్రమలో తయారు చేస్తున్న షూలను ఏ విధముగా తయారు చేస్తారో జనరల్ మేనేజర్ ముత్తు గోవిందు స్వామి, పిఆర్వో మోహన్ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్మికులు పరిశ్రమలో ఏ విధంగా విధులు నిర్వహిస్తారని అడిగి తెలుసుకున్నారు కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, కార్మికులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే కోరారు. దీంతో కంపెనీ యాజమాన్యం కార్మికులకు అన్ని వసతులు కల్పిస్తున్నామని కార్మికులకు ఈఎస్ఐ హాస్పిటల్ సౌకర్యం లేనందున కార్మికులకు ఈఎస్ఐ హాస్పిటల్ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు దీంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఉన్నత అధికారులతో మాట్లాడి ఈఎస్ఐ హాస్పిటల్ ను ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, సెల్వం, పచ్చ మాధవ నాయుడు, టి కె శ్రీనివాసన్,చంద్రయ్య, ఏజీ కిషోర్,అలవల శ్రీనివాసులు,బొమ్మన ఏకాంబరం, వేనాటి జనార్ధన్ రెడ్డి,కళానిది, వేలూరు మధు, విజయమ్మ, కె చెంచురామయ్య,రవి, పిఆర్వో అనిల్ కుమార్, అపాచీ పరిశ్రమల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్‌కు ఘన సన్మానం



**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ యాదవ కార్పొరేషన్ చైర్మన్‌గా తిరుపతి పార్ల మెంట్ టిడిపి అధ్యక్షులు నరసింహ యాదవ్ ను నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్త ర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే, ఇందు లో భాగంగా బుధవారం విజయవాడ తుమ్మల కళాక్షేత్రం నందు ప్రమాణ స్వీకరోత్సవ కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, రాష్ట్ర పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, ఎస్ఆర్ పురం మండలం బీసీ సెల్ అధ్యక్షుడు హేమాద్రి యాదవ్,జీడీ నెల్లూరు బీసీ సెల్ అధ్యక్షులు జ్యోతి యాదవ్, చిత్తూరు నగర పార్టీ బీసీ సెల్ నాయకులు కృష్ణమూర్తి యాదవ్, తిరుపతి మునిస్వామి యాదవ్ తదితరులు పాల్గొని ఆంధ్రప్రదేశ్ యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ కు గజ మాలవేసి దుశ్యాలవతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా కోదండ యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బీసీలకు రాజకీయ పదవులతోపాటు నాయకులుగా గౌరవింపబడాలని, ఆర్థికంగా బీసీ సామాజిక వర్గ ప్రజలు ఎదగాలని నిరంతరం కృషి చేస్తూ బీసీ కుల కార్పొరేషన్ల చైర్మన్లను డైరెక్టర్లను నియమిస్తూ బీసీ కుల నాయకులను సమాజంలో గౌరవం పొందే విధంగా ప్రభుత్వ నామినేటెడ్ పదవు లలో నియమించడం అభినందనీయం వర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా కార్పొరేషన్ లకు నిధులు కేటాయించి, బీసీ సామాజిక వర్గ ఆర్థిక అభివృద్ధికి పనిచేయాలని బాధ్యతలు అప్పగించడం బీసీల ఆర్థిక అభివృద్ధికి టిడిపి ప్రభుత్వం సుపరిపాలన అందించి బీసీ సామాజిక వర్గ ప్రజలకు అండగా ఉంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, తెలుగుదేశం పార్టీకి రుణపడి ఉంటామని తెలియజేస్తూ బీసీ వెల్ఫేర్ మంత్రి సవిత కి, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస యాదవ్ కి, చిత్తూరు జిల్లా ఇన్చార్జ్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి కి, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు కి, అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రహదారి పనులను తనిఖీ చేసిన కలెక్టర్

**- పనులు నిర్లక్ష్యంపై గుతెదారుపై అసహనం**
**-వాహనాల రాకపోకలతో దుమ్ము,ధూళి ఏర్పడి కాలుష్య బారిన పడుతున్నమన్న ప్రయాణికులు**
**- ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం**



**యాదమరి, మేజర్‌న్యూస్:** మండలంలోని జోడిచింతల నుంచి కన్ని కాపురం వరకు జరుగుతున్న రోడ్డు మరమ్మతు పనులను జిల్లా కలె క్టర్ సుమిత్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.బుధవారం ఆయన తహసీల్దార్ పార్థసారథి, ఎంపీడీఓ వేణు, ఆర్ అండ్ బీ అధికారులతో కలిసి పనులను జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా పనులు నిర్లక్ష్యంపై గుతేదారుపై ఒకింత అసహనం వ్యక్తం చేశారు.నాసీ రకమైన వస్తువులు వినియోగించకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు.త్వరితగతిన పనులు పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు,గుత్తేదారుకు సూచించారు.కొంతమంది ప్రయాణికులు.. దుమ్ము,ధూళి కాలుష్యంపై అవస్థలు పడుతున్నామని చెప్పారు.దీని వలన అనేకమైన చర్మ, కంటి సంబంధిత వ్యాధులకు గురవుతున్నామని చెప్పారు.తద్వారా వైద్య ఖర్చులకు జేబులు గుల్లవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.రాత్రి వేళలో అయితే వాహనాల రాకపోకలతో ఏర్పడుతున్నటువంటి దుమ్ముతో..ముందు వచ్చే వాహనాల తెలియక ప్రమాదాలు చోటుచేసుకుంటోంది అని వాపోయారు.దీనిపై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు నీటిని చల్లాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.రోడ్డు పనులు జరుగుతున్న నేపథ్యంలో ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షిస్తుండాలని తెలిపారు.అనంతరం మండల రెవెన్యూ కార్యాలయంలో భూముల రీసర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు. పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ అధికారులు,రెవెన్యూ సిబ్బంది,ఈఓపీఆర్డి సుకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు మిర్చి రైతులకు న్యాయం చేసి మద్దతు ధర పెంచండి

## పార్లమెంటులో వైసీపీ ఎంపీ మద్దిల గురుమూర్తి



**తిరుపతి రెవెన్యూ , మేజర్‌న్యూస్:** గుంటూరు మిర్చి రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభం, ముఖ్యంగా దిగుబడులు తగ్గిపోవడం, సాగు వ్యయాలు పెరగడం, మార్కెట్ ధరలు భారీగా పడిపోవడం వంటి సమస్యలు రైతుల జీవనోపాధిపై తీవ్రమైన ప్రభావం చూపుతున్న నేపద్యంలో వైసీపీ తిరుపతి ఎంపి గురుమూర్తి బుధవారం పార్లమెంటులో ప్రత్యేక ప్రస్తావన 377 ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. గుంటూరు జిల్లా ప్రపంచ ప్రఖ్యాత మిరప రకాలైన తేజ, బ్యాడ్గి, డిడి బెస్ట్ వంటి మిరప ఉత్పత్తికి ప్రసిద్ధి చెందిందన్నారు. అయితే, ప్రస్తుతం మిరప రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. మిర్చి సాగుకి పెట్టుబడులు భారీగా పెరిగి ఎకరానికి రూ.2.5 లక్షలకు చేరుకున్నాయని తెలిపారు. కాగా గతేడాది క్వింటాల్‌కు రూ.22 వేలు ఉన్న మిర్చి ధర ఇప్పుడు రూ.10 వేల కంటే తకువకు పడిపోయిందని ఆవేధన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి మద్దతు లేకపోవడంతో రైతులు ఎకరానికి రూ.50 నుంచి 60 వేల వరకు నష్టపోతున్నారని పేర్కొన్నారు. గుంటూరు మిర్చి యార్డు, సత్తెనపల్లి రోడ్డులో పెద్ద సంఖ్యలో రైతులు ధర్నా చేస్తున్న విషయాన్ని కేంద్ర ప్రభత్వం దృష్టికి తీసుకెళ్లారు. రైతులకు సరైన మద్దతు ధర దక్కకుండా ధరలు పతనమయ్యేలా దళారీలు రాష్ట్ర ప్రభుత్వంతో చేతులు కలిపినట్లు ఆరోపణలు ఉన్న విషయాన్ని సభలో ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం మార్కెట్ ఇన్టర్వెన్షన్ స్కీమ్ ద్వారా సహాయం అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఆ నిధులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల వల్ల రైతుల చేతికి చేరని విషయాన్ని ఎత్తి చూపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలవాల్సిన సమయంలో, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం బదులుగా ప్రతిపక్షంపై విమర్శలు చేయడానికే పరిమితం అవుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తక్షణం స్పందించి మిర్చి క్వింటాల్‌కు రూ.18 వేల చొప్పున కొనుగోలు చేసేలా చర్యలు తీఉకోవాలని , రైతులకు న్యాయం చేయాలని కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రిని కోరారు. మిర్చి రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గ్రీవెన్స్‌డే



**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ క్యాంప్ కార్యాలయంలో బుధవారం గ్రీవెన్స్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా సూళ్లూరుపేట పట్టణ, గ్రామీణా ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీలను తీసుకొని సంబంధిత అధికారుల కు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మా నాయకుడు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, ఆదేశాల మేరకు నియోజక వర్గానికి సంబంధించి ప్రజా సమస్యలను తెలుసు కొని ఆ సమస్యలను తక్షణమే పరిస్కరించి ప్రజలకు న్యాయం చేయాలన్న దే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి తిరుమారు సుధాకర్ రెడ్డి, దొరవారిసత్రం మండలం దేశం పార్టీ అధ్యక్షులు వేమ సాని శ్రీ ని వాసులు నాయుడు, మాదవ నాయుడు, కిషొర్, తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక వార్తకు స్పందన

### ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు.. భూమిలోకి ప్రవేశిస్తే కఠిన చర్యలు

**తొట్టంబేడు మేజర్ న్యూస్:** తొట్టంబేడు రెవెన్యూ సర్వేనెంబర్ 89/1 1/24 ఒక ఎకరా 24 సెంట్లు గుంట పోరంబోకు భూమి ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం జరిగింది. ఈ భూమిలో తొట్టంబేడు తాహసిల్దర్ యు మధుసూదన్ రావు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఈ భూమిలో నిర్మాణాలు సాగిస్తే చట్టపురమైన శిరీలు తీసుకుంటామని తెలిపారు.




## తెలుగు పండితులకు ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే



**ఐరాల, మేజర్‌న్యూస్:** మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొలకల నందు తెలుగు పండితులుగా పనిచేస్తున్న జగన్నాథం పదవీ విరమణ సందర్భంగా బుధవారం ప్రధానోపాధ్యాయురాలు శాంతకుమారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, ఎంఈఓ రుశేంద్రబాబు, దామోదర్ నాయుడు, పాకాల ఎంఈఓ బాబ్జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీ మోహన్ , ముఖ్య అతిథులు మాట్లాడుతూ 35 సంవత్సరాలు తెలుగు పండితులుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి, ఇప్పుడు పదవీ విరమణ పొందుతున్న జగన్నాథంకు శుభాకాంక్షలు తెలియజేసి, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అనంతరం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంఈఓ లు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, బంధుమిత్రు మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని శాలువా కప్పి, గజమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గిరిధర్ బాబు, సీనియర్ నాయకులు హరిబాబు నాయుడు, ఉప సర్పంచ్ బత్తల సురేందర్ నాయుడు, ఎక్స్ ఎంఈఓ గంగయ్య, స్పందన ఫౌండేషన్ శ్యామల,స్కూల్ కమిటీ చైర్మన్ సుజాత శ్రీనివాసులు నాయుడు,యుటిఎఫ్ నాయకులు సోమశేఖర్ నాయుడు, ఏకాంబరం నాయుడు, దేవరాజులు,నాయుడు, రిటైర్డ్ టీచర్ సదాశివం , ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాధిస్తాం.. స్వర్ణ కుప్పం.. నియోజకవర్గంలో 11 వేల ఇళ్లు మంజూరు

## - కడా పీడి వికాస్ మరమ్మాత్



**కుప్పం, మేజర్‌న్యూస్ :** అంచెలంచెలుగా స్వర్ణ కుప్పమే లక్ష్యంగా పనిచేస్తాం అని కడా పీడి వికాస్ మరమ్మాత్ తెలిపారు. బుధవారం ఆయన కడా కార్యాలయం నందు నిర్వహిం చిన పాత్రికేయ సమావేశంలో ప్రసంగిస్తూ సీఎం చంద్ర బాబు నాయుడు కలలు గంటున్న స్వర్ణ కుప్పంను సా ధించడానికి ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నట్టు తెలి పారు. ఇందులో భాగంగా పేదల సొంతింటి కలను నిజం చేయడానికి నియోజకవర్గంలో సుమారు 11 వేల ఇళ్లను మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. నీటి సమస్య లను పరిష్కరించరించేందుకు ఇప్పటివరకు సుమారు రూ. 4 కోట్లు ఖర్చు చేశామని, 2026 డిసెంబర్ లోపు నియోజకవర్గ వ్యాప్తంగా సోలార్ విద్యుత్‌ను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పనిచేసు ్తన్నామన్నారు. పాఠశాలల రూపురేఖలను మార్చేందుకు రూ.10 కోట్లు కేటాయిస్తున్నామని, ఎస్సీ హాస్టళ్లలో రూ. 3 కోట్లతో మరమ్మత్తు పను లు చేపడుతామన్నారు. కుప్పం పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్ద టానికి చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. ఇందుకోసం ప్రణాళిక బద్ధం గా పనిచేస్తున్నామని, పట్టణంలో నూతనంగా 2 పార్కులు ఏర్పాటు చే యడానికి చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. జూన్ నెల నుండి పట్ట ణంలో ఎలక్ట్రిసిటీ, బ్యూటిఫికేషన్ పనులు చేపడుతామన్నారు. పట్ట ణంలో ప్రధానంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పను లు చేపడుతామన్నారు. 2 నెలల్లో రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. నీయోజకవర్గంలో దేవాలయాల అభివృ ద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామన్నారు. నిరుద్యోగ నిర్మూలనలో భాగంగా జాబ్ మేళా నిర్వహించి 345 మం దికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్టు తెలిపారు. మధర్ డైరీ, అలీప్ సంస్థల్లో సుమారు 12 వేల ఉద్యోగాలు వస్తా యన్నారు. 5 ఏళ్లలో సుమారు 30 వేల మందికి ఉపాధి కల్పించాలని కార్యాచరణ రూపొందించామన్నారు. నియోజకవర్గ అభి వృద్ధిపై సిఎం తరచూ సమీక్షిస్తున్నారని, రెండు రోజులు నిర్వహించిన సదరం క్యాంపులో రికార్డు స్థాయిలో 5,175 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. ఇప్పటివరకు 7 ప్రాజెక్టులను కుప్పం నియోజకవర్గానికి తీసుకువచ్చామని, ఇదేవిధంగా సీఎం సహాయ సహ కారాలతో ముందుకు వెళుతూ స్వర్ణకుప్పం సాధించి తీరుతామన్నారు.

# ఎంపీపీ నార్త్ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం



**పలమనేరు మేజర్‌న్యూస్:** ఎంపీపీ పలమనేరు నార్త్ పాఠశాలలు వార్షికోత్సవానికి మండల విద్యాశాఖ అధికారులు పి. లీలారాణి,సి.బాల సుందరం, లతా, హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... విద్య అనేది జ్ఞానం నైపుణ్యాలను సమాచారాన్ని అందించే ఒక ముఖ్యమైన సాధనం . ఈ సాధనాన్ని ఉపయోగించుకొని మీ జీవితాలను మెరుగుపరుచుకొని ఉన్నత స్థానానికి వెళ్లాలని కోరుకుంటున్నాను అని చెప్పడం జరిగింది. అనంతరం మండల విద్యాశాఖ అధికారి సి బాలసుంద్రం మాట్లాడుతూ.... విద్య అనేది మన ఆలోచనలు విస్తరింప చేస్తుంది. మన దృక్పథాన్ని మారుస్తుంది. కాబట్టి విద్యార్థులైన మీరు విద్య ద్వారా మంచి భవిష్యత్తును ఏర్పరచుకొనేసి సమాజ సేవకు దేశ అభివృద్ధికి తోడ్పడాలని కోరుకుంటున్నాను చెప్పడం జరిగింది.విద్యలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారులు చేతులు మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి విద్యార్థులు తల్లిదండ్రులు చైర్పర్సన్, సిఆర్ఎంటిలు హాజరై జయప్రదం చేశారు.

# నేడు సంత వేలం

**యాదమరి మేజర్‌న్యూస్ :** మండల పరిధి చిన్నిరెడ్డిపల్లి క్రాస్ నందు ప్రతి బుధవారం నిర్వహించు వారపు సంతకు నేడు వేలం పాట నిర్వహించునున్నారు.బుధవారం ఈసందర్భంగా ఈఓపీఆర్డి సుకుమార్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.నేటి మధ్యాహ్నం మూడు గంటలకు స్థానిక సంత నిర్వహించు స్థలం నందు గల చెత్త సేకరణ కేంద్రం వద్ద..రుసుము వసూలు చేసుకునే గుత్త హక్కుకు ఈ వేలం పాట జరుగుతుందని చెప్పారు.ఆసక్తి గల గుత్తేదారులు ముందస్తుగా రూ.92500లను డిపాజిట్ గా చెల్లించి వేలం పాటలో పాల్గొనవచ్చని చెప్పారు.

# మున్సిపల్ డంపింగ్ యార్డ్ లో అగ్నిప్రమాదం




పుంగనూరు మేజర్ న్యూస్: మండల పరిధిలోని అరవపల్లి డంపింగ్ యార్డ్ నందు బుధవారం అగ్నిప్రమాదం జరుగుతున్నదని తెలియడంతో ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు సిబ్బందితో కలిసి అగ్నిప్రమాద స్థలమునకు వెళ్లి డంపింగ్ యార్డ్ నందు అగ్నిమాపక సిబ్బంది మున్సిపాలిటీ సిబ్బంది కలిసి వాటర్ ట్యాంకర్ నీటితో మంటలను అదుపు చేయడం జరిగింది. ఈ అగ్ని ప్రమాదము నందు డంపింగ్ యార్డ్ మున్సిపాలిటీకి సంబంధించిన బిల్డింగ్స్ కు అగ్ని వ్యాపించకుండా నిరోధించడం జరిగిందనిఈ అగ్ని ప్రమాదానికి కారణం ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ధూమపానం సేవించి ఆర్పకుండా పారవేసిన ముక్కల వలన ప్రమాదం జరిగినట్లు అక్కడ ఉన్న వాచ్ మెన్ తెలియజేశారని ఫైర్ ఆఫీసర్ తెలిపారు .

# తుమ్మూరు శ్మశాన వాటికకు తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలి




**నాయుడు పేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మున్సిపాలిటీలోని తుమ్మూరులో దాత సన్నారెడ్డి రాజారెడ్డి సౌజన్యంతో సుమారు కోటి 30 లక్షలు వ్యయంతో నిర్మించిన స్మశాన వాటికకు తాగునీరు విద్యుత్ సౌకర్యం కల్పించాలని తుమ్మూరు గ్రామ ప్రజలు బుధవారం మున్సిపాలిటీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు.స్మశాన వాటిక నిర్మాణం పూర్తయి 8 నెలలు కావస్తుందన్నారు.అప్పటి నుండి అనేక పర్యాయాలు మున్సిపల్ అధికారులకు స్మశాన వాటికకు విద్యుత్ సౌకర్యం,తాగునీరు సరఫరా చేయాలని అనేక వినతి పత్రాలు సమర్పించామని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే తుమ్మూరు స్మశాన వాటికకు తాగునీరు విద్యుత్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.లేనిచో సమస్యను జిల్లా కలెక్టర్కు వివరిస్తామని అన్నారు.

# సెప్టిక్ ట్యాంక్ ప్రమాదంలో ఒకరు మృతి .. ఇద్దరి పరిస్థితి విషమం



సూళ్లూరుపేట రూరల్, మేజర్ న్యూస్: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతం సమీపంలో ఉన్న (షార్) ఉద్యోగస్తుల నివాసులు ఉన్న పులికాట్ నగర్ కాలనీలో సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేస్తూ ఎద్దల నాగరాజు(41) దుర్మరణం చెందాడు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండం తో మెరుగైన వైద్యం కోసం నెల్లూరు ఆసుపత్రికి తరలించారు. దావాది గుంట గ్రామానికి చెందిన నాగరాజు 15 సంవత్సరాలుగా యస్. డి.హెచ్. అనే కాంట్రాక్టర్ ఉద్యోగిగా పని చేస్తున్నాడు. ఇందులో భాగంగా కాలనీలో ఉన్న ట్యాంక్ను శుభ్రం చేయడం కోసం ట్యాంక్ లోపలికి దిగిన సమయం లో ఊపిరి ఆడక ప్రాణాలు కోల్పోయాడు. కాలనీలో ఉన్న,హాస్పిటల్ వద్ద మృతి ని కుటుంబ సభ సభ్యులు అధికారులను కలసి భాద్యుల పై చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని కోరారు. విషయం తెలుసు కున్న సూళ్లూరుపేట తహా సిల్ దారు నరసింహులు, ఎస్సై,, బ్రహ్మ నాయుడు, సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ధ్వజస్తంభం సంప్రోక్షణం

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ధ్వజస్తంభం సంప్రోక్షణ కార్యక్రమాలు బుధవారం శాస్త్రోక్తంగా ప్రారం భమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం 8 నుండి 11.15 గంటల వరకు యాగశాలలో వాస్తుహోమం నిర్వహించారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటల వరకు కళాపకర్షణ, యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరుగనున్నాయి. ఆలయ అర్చకులు సూర్యకుమారాచార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. ఏప్రిల్ 3న ఉదయం 8.15 నుండి 11 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు, సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు జీవ ధ్వజస్తంభ మహా శాంతి అభిషేకం, పూర్ణాహూతి జరుగనుంది.

# ప్రజా ఫిర్యాదులలో వచ్చిన సమస్యలన్నిటిని త్వరగా పరిష్కరించండి

## - అధికారులకు ఎమ్మెల్యే సూచన



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం వెలుగు సమైక్య కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వచ్చిన అర్జీలన్నిటిని తక్షణమే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు మరియు రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ వి. ఎం థామస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను అక్కడికక్కడే సంబంధాధికాలతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి ఆదేశాలతో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని మంచి విశేష స్పందన వచ్చిందన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు అందజేయడం జరిగింది.. ఈ ప్రజా ఫిర్యాదుల దినంలో 167 సమస్యలు వచ్చినట్లు ఆయన తెలిపారు. సమస్యలు వచ్చిన వాటిని సంబంధిత అధికారులకు పరిశీలించి త్వరగా పరిష్కరించాలన్నారు. వీటి అన్నిటిని ఆన్లైన్ ద్వారా సంబంధిత శాఖలకు పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి, తాసిల్దార్ నాగరాజు, మండల స్థాయి అధికారులు, తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు చెంగ్రాయ్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వరరాజు, రాష్ట్ర రైతు కార్యలో కార్యదర్శి మాదిరాజు జనార్ధన్ రాజు, రవి యాదవ్, కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు అన్నామలై, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం తరలిస్తున్న ముగ్గురు అరెస్ట్



**శాంతిపురం మేజర్‌న్యూస్:** తమిళనాడు చెందిన ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ నరేష్, వారి సిబ్బంది పట్టుకున్నారు. పోలీసుల కథనం మేరకు రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అవహనాలు తనకి నిర్వహిస్తుండగా అశోక్ లేలాండ్ వాహనంలో 58 మూటలు కలిగిన 3009 కేజీల రేషన్ బియ్యం ను అక్రమంగా తమిళనాడు బార్డర్ నుండి కర్నాటక రాష్ట్రం, బంగారుపేట లోని రైస్ మిల్లులకు తరలిస్తున్నట్టు గుర్తించి ముద్దాయిలను పట్టుకొని వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యం విలువ సుమారు 90,000 విలువ చేయొచ్చని అంచనా వేశారు. ముద్దాయిలను శాంతిపురం మండలం నడింపల్లి చెందిన టీ వీ తులసిరామ్, వి కోట మండలం కొత్తపల్లికి చెందిన కుశాల్ కుమార్, గుడిపల్లి మండలం యామగానపల్లి చెందిన బి నాగేంద్ర గా గుర్తించి కేసు నమోదు చేసినట్టు ఎస్సై నరేష్ తెలిపారు. ఎవరైనా రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# పోలీసు కుటుంబానికి ఆర్థిక సాయం



**చిత్తూరుక్రైమ్ మేజర్ న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజ కవర్గం ఎస్.ఆర్.పురం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ మంగళవారం అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్ ఆనందబాబు అంత్యక్రియలు ఆయన స్వగ్రామమైన జి.డి.నెల్లూరు మండలం, కడపగుంట గ్రామంలో నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా, ఆయన సతీమణి ఎం.మాధవి కి చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు ఆదేశాల మేరకు, పోలీస్ శాఖ తరఫున ఫ్లాగ్ ఫండ్ రూ, 25,000, విడో ఫండ్ రూ, 50,000, అంత్యక్రియల ఫండ్ రూ, 25,000 మొత్తం రూ ఒక లక్ష రూపాయలు చిత్తూరు జిల్లా పోలీసు అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉదయ్‌కుమార్, అసోసియేషన్ సభ్యులు అందజేశారు. చిత్తూరు పోలీస్ శాఖ పోలీసు కుటుంబాలకు ఎప్పుడూ అండగా ఉంటుందని, పోలీసు సిబ్బందికి ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు, వారి కుటుంబ సభ్యులకు తగిన విధంగా సహాయాన్ని అందించడానికి పోలీస్ శాఖ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని, తెలియజేశారు.

# చింత చెట్టు పై నుండి పడి వ్యక్తికి తీవ్రగాయాలు

**పుంగనూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మంగళం పంచాయతీ కంగా నెల్లూరు గ్రామంలో ఒక వ్యక్తి చింత చెట్టు నుండి కింద పడిన సంఘటన చోటుచేసుకుంది వివరాల్లోకెళ్తే గ్రామానికి చెందిన లక్ష్మణ కుమారుడు శంకర చింత చెట్టులో చింతకాయలు రాల్చుతూ క్రింద పడ్డాడు వెంటనే స్థానిక కూలీలు గమనించి 108 వాహనం ద్వారా శంకరప్పను పుంగనూరు ఏరియా ఆసుపత్రి కితరలించారుశంకరప్ప పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సిఫారిసు మేరకు మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా ఆస్పత్రికి తరించారు.

# గిరిధర్ తండ్రి వర్ధంతి



**కుప్పం, మేజర్ న్యూస్ :** కుప్పం తెలుగుదేశం పార్టీ యువనేత, పట్టణ ట్రెజరర్ గిరిధర్ బాబు తన తండ్రి వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తన తండ్రి సుబ్బ రాయుడు శెట్టి మరణించి మూడు సంవత్సరాలు పూర్తి కావస్తున్న నేపథ్యంలో వర్ధంతిని సెట్టిపల్లి లోని విక్టరీ బోర్డింగ్ బధిర పాఠశాల నందు అన్నదాన కార్యక్రమంను కుటుంబ సమేతంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు దాతలను అభినందించారు.

# న్యాయ బద్ధమైన సమస్యలు పరిస్కరించాలి



**సూళ్ళూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** సూళ్లూరు పేట ఆర్టీసి కార్మికులు తమ దీర్ఘ కాలంగా పెన్నింగ్ లో ఉన్న సమస్యల ను పరిస్కరించాలని బుధవారం ఆర్టీసి కార్మికులు తమ నిరస నను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిపో సెక్రటరీ సుబ్రమణ్యం మాట్లాడుతూ రాష్ట్ర నాయకుల మేరకు 2019 సర్క్యులర్ ను పూర్తి స్థాయిలో అమలు చేయలన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి. కాని మా సమస్యల ను పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా బుధవారం డ్యూటి లో ఉన్న మేమంతా రెడ్ బాడ్జీ దరించి నిరసన తెలపడం జరిగిందని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం పెన్నింగ్ లో ఉన్న సస్యలకు న్యాయ 0 చేయాలని కోరుతున్నా ము. ఈ కార్యక్రమంలో చైర్మెన్ బాస్కర్, రాధయ్య, ఆరోగస్తు లు పాల్గొన్నారు.

# రీ సర్వేను పరిశీలించిన తహాశీల్దార్

**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని లదిగం లో జరుగుతున్న వ్యవసాయ భూములరీ సర్వేను మండల తహసిల్దార్ హనుమంతు



బుధవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ భూములకు సంబంధించిన రికార్డులను సరిచూసుకోవాలన్నారు వ్యత్యాసాలు ఉంటే తగిన భూమి రికార్డులు కార్యాలయానికి తీసుకొచ్చి సరి చేసుకోవాలన్నారు అంతేకాకుండా రీ సర్వేలో ఎప్పటికప్పుడు కూసాలు నాటుకొని తమ చెక్ బందీలను సరిచూసుకోవాలన్నారు అనంతరం రికార్డులు పరిశీలించారు ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ కొనసాగర్ రెవెన్యూ అధికారులు సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# నేడు శ్రీ కోదండరామస్వామి వారి రథోత్సవం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** శ్రీ కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో 8వ రోజైన గురువారం రథోత్సవం వైభవంగా జరుగనుంది. ఉదయం 5.15 గంటలకు మీన లగ్నంలో స్వామివారు రథారోహణం చేస్తారు. ఉదయం 9.15 గంటలకు రథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు అశ్వవాహనంపై స్వామివారు విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

## మహాలక్ష్మి దేవి అలంకారం లో వైష్ణవీదేవి

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండలం లోని పుదిపట్లలో స్వయంబు గా వెలసిన వైష్ణవి దేవి ఆలయంలో లలితాదేవి నవరాత్రులలో భాగంగా మూడవరోజు మహాలక్ష్మి అలంకారం లో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకురాలు శ్రావణి అమ్మవారికి పూజలు చేసి, అలంకరణ చేశారు. ఈ పూజకు మండలం నుండే కాకుండా చుట్టుపక్కల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఇక్కడ ఈ స్వయంబుగా వెలసిన అమ్మవారి ఆశీస్సులకోసం అనునిత్యం ప్రజలు వస్తుంటారు. అలాగే ఇక్కడ సంతానం లేని వాళ్ళు అమ్మవారి సేవచేసుకొని మొక్కులు చేసుకొని, వాళ్ళకు సరుతాన భాగ్యం కలిగిన తర్వాత ఎందరో నిత్య కార్యక్రమాలు చేస్తుంటారు. దక్షిణ భారతదేశం లోగల ఏకైక స్వయంబు వైష్ణవి దేవి ఆలయం కావడం విశేషం.



## 7 నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేసవి తరగతులు



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 7నుంచి వేసవి తరగతులు ప్రారంభిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జయప్రకాష్ తెలిపారు ఇంటర్ సెకండియర్ పది పరీక్షలు రాసినవారికి క్లాసులు పెట్టుకొంటున్నట్లు వివరించారు ప్రభుత్వం వారందరికీ ఉచిత పుస్తకాలు అందిస్తారు అన్నారు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## బండారుపల్లి మీదుగా ఆర్టీసీ బస్సు

**ఏర్పేడు మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నుండి బండారుపల్లి వయ సుబ్బానాయుడు కండ్రిగ మీద ఆర్టీసీ బస్సు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోల ఆనంద్ ఆదేశాల మేరకు బండారుపల్లి వయా సుబ్బానాయుడు కండ్రిగ తొండమనాడు మీదుగా ప్రతి రోజు ఏడు సార్లు ఏపీస్ ఆర్టిసి బస్సు సౌకర్యం జారీ చేయడం జరిగింది. ఈ అవకాశాన్ని ప్రయాణికులకు అందించిన నియోజకవర్గం ఎమ్మెల్యేకి బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ఆనంద్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల బిజెపి యువ మోర్చా అధ్యక్షులు చెంచురెడ్డి ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.



## పశువుల తాగునీటి తొట్టిల నిర్మాణానికి భూమి పూజ



**శాంతిపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కెనమాకులపల్లి గ్రామపంచాయతీ, బిదుగుమాకులపల్లి వారపు సంతలో మరియు అబకల దొడ్డి గ్రామపంచాయతీ జంగాలపల్లి గ్రామంలో పశువులకు త్రాగునీటి సౌకర్యం కొరకు త్రాగునీటి తొట్టిలను ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించడానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు విశ్వనాథ నాయుడు మంగళవారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులకు ఎన్నో ఉపయోగకరమైన పథకాలు ఉన్నాయని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవోలు హరినాథ్, కవిత, టి ఏ లు ధర్మలింగం, దేవేంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్లు రూప, పావలరాణి, వెంకటపతి, సి.సుబ్రహ్మణ్యం, సొన్నేగానిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ మంజునాథరెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ నాగరాజు, బీసీ సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రమేష్, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ

**తొట్టంబేడు మేజర్ న్యూస్:** మండలంలోని గ్రామీణ క్రీడాకారులను మరింతగా ప్రోత్సాహిస్తానని సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తొట్టంబేడు యువతకు కలవగుంట భరత్ యువసేన సభ్యుల ద్వారా క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు.మండలంలో అనేక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా ఉంటున్న కలవగుంట భరత్ రెడ్డి కు యువకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భరత్ యువసేన సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## తడలో 5577 పెన్షన్ల పంపిణీ

**-ఎంపీడీవో ఎన్ విజయకుమార్**



**తడ మేజర్ న్యూస్:** మండలంలోని 16 సెక్రటేరియట్ పరిధిలో ఉన్న 5878 పెన్షన్లకు గాను మంగళవారం 5577 పెన్షన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో ఎన్ విజయ్ కుమార్ తెలిపారు మొత్తం 94.84% పెన్షన్ దారులకు ఉదయం నుండి సాయంత్రం వరకు పెన్షన్ దారుల ఇంటి వద్దకు వెళ్లి స్వయంగా అందజేసినట్లు తెలిపారు ఈ పెన్షన్లను పంచాయతీ సెక్రటరీలు సచివాలయం సిబ్బంది పాల్గొని ఫంక్షన్ దారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఫంక్షన్లు అందజేసినట్లు తెలిపారు. మిగిలిన పెన్షన్లను గురువారం అందించనున్నట్లు తెలిపారు.

# కార్మికుల పిల్లల కోసం 'రాక్వర్త్' విద్యా భరోసా

**- బాలికలు, పేద పిల్లలకు ప్రాధాన్యత**

**- ఈ ఏడాది 22 మంది విద్యార్థులకు రూ.15 లక్షల ఫీజు చెల్లింపు**







తడ (శ్రీసిటీ) మేజర్ న్యూస్: శ్రీసిటీలోని రాక్‌వర్త్ సిస్టమ్ ఫర్నీచర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ, కంపెనీ కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా సామాజిక బాధ్యత పట్ల తన నిబద్ధతను చాటుకుంటోంది. 1వ తరగతి నుంచి ఇంజనీరింగ్ విద్య వరకు విద్యా ఫీజులు (పుస్తకాలు, వాహనం ఫీజుతో సహా) పూర్తిగా చెల్లిస్తూ పిల్లల చదువులను ప్రోత్సహిస్తోంది. పరిశ్రమలో దిగువస్థాయి ఉద్యోగులకు, వారి సీనియారిటీ ఆధారంగా ఎంపిక చేసి, వారి పిల్లలకు చేయూత ఇస్తున్నారు. పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ శైలేష్ కుమార్, తన తల్లి జ్ఞాపకార్థం మీనాదేవి మెమోరియల్ ట్రస్ట్ పేరిట గత నాలుగేండ్లుగా ఈ కార్యక్రమం కొనసాగిస్తున్నారు. మంగళవారం కంపెనీ ఆర్థిక వార్షిక దినోత్సవ పూజ సందర్భంగా, లబ్ధిదారుల కుటుంబాలకు విద్యా సహాయక పత్రాలను శైలేష్ కుమార్ సింగ్ అందజేశారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను 22 మంది పిల్లలకు 15 లక్షల రూపాయలను నేరుగా ఆయా విద్యా సంస్థలకు చెల్లించేలా ఏర్పాట్లు చేశారు. కంపెనీ చొరవను శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ప్రశంసించారు. ఉద్యోగులు, వారి కుటుంబాల సంక్షేమం కోసం రాక్‌వర్త్ నిబద్ధత నిజంగా అభినందనీయమని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీసిటీలోని ఇతర పరిశ్రమల యాజమాన్యాలు దీనిని స్ఫూర్తిగా తీసుకుని మరిన్ని మంచి కార్యక్రమాలతో ముందుకు సాగుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తంగా ఇప్పటివరకు 40 మంది పిల్లలకు 31 లక్షల రూపాయలు విద్యా పెట్టుబడి సాయాన్ని రాక్‌వర్త్ అందచేసింది. 2026 నాటికి 100 మంది పిల్లలకు ఈ సాయం పరిధిని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2011లో శ్రీసిటీలో ఏర్పాటైన రాక్‌వర్త్ పరిశ్రమలో అధునాతన, అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలు కలిగిన ఆఫీస్, ఎడ్యుకేషనల్, లేబొరేటరీ ఫర్నీచర్‌ను తయారు చేస్తారు. 2015లో %ం% ఫర్నీచర్ కేటగిరీలో మేక్ ఇన్ ఇండియా అవార్డును కంపెనీ అందుకుంది. ఇందులో 400 మంది పనిచేస్తుండగా, వారిలో 90 శాతం మంది స్థానిక, పరిసర ప్రాంతాలకు చెందిన వారు కావడం ప్రత్యేకం.

# కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగులపై వివక్ష విడనాడాలి

**-15 నెలల వేతనాలు వెంటనే చెల్లించాలి**

**-విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ డిమాండ్**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఏపీ ఎస్పీడీసీఎల్ పరిధిలో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగులపై వివక్ష చూపడం యాజమాన్యానికి తగదని,తక్షణం వారికి రావాల్సిన 15 నెలల వేతనాన్ని చెల్లించాలని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ను ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (జీ- 3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ డిమాండ్ చేశారు.మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 33/11 కెవి చల్లాపల్లి సబ్ స్టేషన్ నందు షిఫ్ట్ ఆపరేటర్లుగా ఇ.మహేష్, ఎన్ జి.వెంకటేష్, వి.చిరంజీవి,ఎస్. హరి నాయక్ అనే యువకులు గత 15 నెలలుగా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు.వారు 2023 డిసెంబర్ 15వ తేదీన విధుల్లో చేరడం జరిగిందని, ఆనాటి నుంచి నేటి వరకు వారి వేతనాల విషయంలో సత్యసాయి జిల్లాలోని ఎస్పీడీసీఎల్ కు చెందిన ఎస్ఈ నిర్లక్ష్యం వహించడం బాధాకరమన్నారు.ఈ విషయాన్ని తాము అసోసియేషన్ తరపున జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ (కర్నూలు జోన్) కు తీసుకెళ్లడం జరిగిందన్నారు.అలాగే కర్నూలు జిల్లాలోని విద్యుత్ కార్మికుడు తన బదిలీ కోసం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సిఫార్సు లేఖను అధికారులకు అందజేసినా ఫలితం శూన్యమని వాపోయారు. చిత్తూరు జిల్లాలోని పుంగనూరు డివిజన్ కు సంబంధించి పెయిడ్ హాలిడేస్ కు యాజమాన్యం అనుమతి ఇచ్చినా, కార్మికులకు చెల్లించకుండా నిర్లక్ష్యం వహించడం బాధాకరమన్నారు. ఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ను కలిసి విద్యుత్ కార్మికులకు రావాల్సినటువంటి 2022 పిఆర్సి అరియర్స్ బకాయిలను అలాగే సర్వీస్ ఇన్సెంటివ్ మీద తగిన నిర్ణయం తీసుకోవాలని తాము కోరడం జరిగిందన్నారు. అదేవిధంగా కర్నూలు అనంతపురం,చిత్తూరు జిల్లా కమిటీ ఇచ్చినటువంటి జిల్లా పరిధిలోని సమస్యలను పరిష్కరించమని సిజిఎం హెచ్ఆర్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.పై సమస్యల పైన సానుకూలంగా స్పందించినటువంటి సిజిఎం హెచ్ఆర్డి వారికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సుధాకర్ తెలిపారు.



## ప్రపంచ ఆటిజం వైకల్యం పై అవగాహన దినోత్సవం

**నగరి మేజర్ న్యూస్ :** నిండ్ర మండలం, భవిత కేంద్రం నందు ప్రపంచ ఆటిజం వైకల్యంపై అవగాహన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 2 వ తేదిన ప్రపంచ ఆటిజం పైన అవగాహన దినోత్సవం జరుపుకోవడానికి ముఖ్య కారణం పిల్లలు చిన్న తనం నుండి ఆటిజం వ్యాధికి గురి కాకుండా ఉండటానికి తల్లిదండ్రులకు ఈ ఆటిజం పైన అవగాహన ఉండాలని మండలం విద్యాశాఖాధికారులు వసుమతి దేవి, శ్రీదర్ రాజు గారు తెలిపారు. ఆటిజం అనేది ఒక మానసిక స్థితి దీనినే మూగ వ్యాధి అంటారని, ఆటిజం గల పిల్లలు మానసికంగా, ఒంటరిగా, చేసిన పనులే మరలా మరలా చేయడం వంటి లక్షణాలు కలిగి ఉంటారని నిండ్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయులు రాజేష్ గారు తెలియజేశారు. ఆటిజం గల పిల్లలను ముందు గానే గ్రహించి భవిత కేంద్రానికి పంపించడం వలన ఈ పిల్లలకు తగిన విధానంలో విద్య ను అందించడం జరుగుతుందని సహిత ఉపాధ్యాయులు వెంకటేశు లు తెలిపారు. 21 రకాల వైకల్యాలలో ఆటిజం వైకల్యం పైన అప్రమత్తంగా ఉన్నట్లైతే ఆటిజం కి గురి కాకుండా ఉండవచ్చని సహిత ఉపాధ్యాయులు వాసు తెలిపారు. తదుపరి పిల్లలకు వినికిడి యంత్రాలు, రొలేటర్, విద్యా సామగ్రి, బిస్కెట్లు, మజ్జిగ ఇచ్చి పిల్లలను ఉత్తేజ పరిచారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, వారి తల్లిదండ్రులు, స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గిరి, సహిత ఉపాధ్యాయులు వెంకటేశులు, వాసు కేర్ టేకర్ గీత పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి ఎమ్మెల్యే పాలాభిషేకం



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం కొల్లాగుంట గ్రామంలో ఉన్న చేనేత కార్మికులు తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా 200 యూనిట్లు ఉచిత కరెంటు శాసనసభలో అమలు చేయడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి గ్రామస్తులు మరియు గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు మరియు రాష్ట్ర ప్రభుత్వ విప్ పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి అభివృద్ధి సంక్షేమ ప్రభుత్వ దేయమని అన్నారు. గ్రామంలో అసంపూర్తిగా ఉన్న రోడ్లను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, బీసీ సెల్ నాయకుడు రవి యాదవ్, రాష్ట్ర రైతు కార్యవర్గ కార్యదర్శి మాదిరాజు జనార్ధన్ రాజు, బిజెపి నాయకుడు రాజేంద్ర గ్రామస్తులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య రానీయొద్దు



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** వేసవిలో తాగునీటి సమస్య రానీయొద్దని తాగునీటి సమస్యల పరిష్కరించడానికి సమన్వయంతో పని చేయాలని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హేమలత, పంచాయతీ విస్తరణ అధికారి శారదా దేవి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశంలో నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు నిరంతరం అందుబాటులో ఉండాలని తెలిపారు. మంచినీటి ట్యాంకుల క్లీనింగు మరియు క్లోరినేషన్ తప్పనిసరిగా చేయించాలన్నారు.

# నగరంలో భవన నిర్మాణ వ్యర్థాలు లేకుండా చర్యలు చేపట్టండి

**కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో ఎక్కడా భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్త కుప్పలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని గ్రీన్‌పార్క్ అపార్ట్మెంట్, డి.ఆర్.మహల్ రోడ్డు, హరేరామ హరే కృష్ణ మార్గం, న్యూ బాలాజి కాలనీలోని ట్రాన్స్ఫర్ స్టేషన్, అన్నా క్యాంటీన్‌ను అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పలు చోట్ల భవన నిర్మాణ వ్యర్థాలు ఉంటున్నాయని వాటిని వెంటనే శుభ్రం చేయించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. రాత్రి సమయాల్లో స్వీపింగ్, చెత్త కుప్పల తొలగింపు ప్రతి రోజూ చేయాలని అన్నారు. గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్ వద్ద ఏర్పాటు చేసిన చెత్త నిర్వహణ పాయింట్ లాగే అపార్ట్మెంట్‌ల వద్ద చేసేలా చూడాలని, ఇస్కాన్ వంటశాల వద్ద తడి చెత్తతో గ్యాస్ ఉత్పత్తి చేస్తున్న విధంగా హొటల్స్ వారు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అన్నా క్యాంటీన్‌ను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిఈలు మహేష్, రమణ, మధుబాబు, ఏసిపి బాలాజి, శానిటరీ సూపర్ వైజర్లు ఉన్నారు.





# సూర్యప్రభ వాహనంపై కోదండరాముడి కటాక్షం

(మొదటిపేజీ తరువాయి)

11.30 గంటల వరకు సీత లక్ష్మణ సమేత శ్రీరామ చంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ మునిశంకర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.









# మామూళ్ల మత్తు మందు

(మొదటిపేజీ తరువాయి)

బృందాలతో తిరుపతి జిల్లాలో షాపులు పై దాడులు చేస్తున్నారు స్టాక్ రికార్డుకు స్టాకు మధ్య తేడా ఎంతనేది తూతూ మంత్రంగా పరిశీలిస్తున్నారు.

**డ్రగ్స్ అధికారుల ఏమిచేస్తున్నారు...** అడిగిన మందులు లేవని వేరొక బ్రాండ్‌తో ఉన్న మందులను వినియోగదారులకు ఇస్తున్నారు దోపిడీ మాత్రం ఆగడం లేదు. మందుల ధరలు పెంచి విక్రయిస్తున్నా.. అయినా అడిగేవాడు లేడు. మందులు ఎంత అంటే అంత పెట్టి కొనాల్సిందే మెడికల్ షాపు ల్లో నకిలీ మందులు ఇబ్బడి ముబ్బడిగా ఉంటున్నా ఇటీవల చేసిన తనిఖీల్లో ఒక్కటి పట్టుకోలేక పోవడం కొసమెరుపు. మరోవైపు మందుల ధరలు ఇష్టానుసారం పెంచేస్తున్నా అడిగేవారు లేక పోవడమే ప్రధాన కారణం అని చెప్పవచ్చు సుమా. చాలా మందులు దుకాణంలో పిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్ముతున్నారు. విజిలెన్స్ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వెళ్లిపోతున్నారు మందుల షాపుల్లో జరుగుతున్న దందా తో ఎవ్వరి చేబులోకి ఎంత డబ్బులు వెళుతుందో ఎవ్వరికి తెలియదు. బీపీకి వాడే 15ట్యాబ్లెట్లు కరోనాకు ముందు రూ.17 వరకూ ఉండేది. ప్రస్తుతం దాని ధర రూ.24గా ఉంది. మందుల ధరలు పెంచేసి విక్రయిస్తున్నారు. జనరిక్ మెడికల్ షాపుల్లోనూ అధిక ధరలకు అమ్మేస్తున్నా కనీస తనిఖీలు కానరావడం లేదు. మరోవైపు అన్లైన్లోనూ మందులు అమ్మేస్తున్నారు. ఇంకోవైపు మత్తు టాబ్లెట్ల వాడకం పెరి గునట్లు సమాచారం.

**ప్రతీ దానికో రేటు...** ఎవరైనా మెడికల్ షాపు పెట్టుకోవాలంటే పదో తదగతి చదివితే చాలు. నాలుగేళ్లు అనుభవం ఉండాలి. కానీ పార్మాసిస్ట్ పర్యవేక్షణలో మం దులు అమ్మాలి అంటే డిగ్రీ చదివితే ఒక ఏడాది. అనుభవం ఉంటే చాలు ఎంత పెద్దపాపు పెట్టాలన్నా కేవలం 3 వేలు చలానా కడితే చాలు లైసెన్స్ ఇవ్వడానికి సరిపోతుంది కానీ మనవాళ్లు భారీగానే ముడుపులు ఇస్తే ఇట్టే మెడికల్ షాపు లైసెన్స్ ఇస్తారు ఇక ప్రతి ఆరు నెలలకోసారి మామూళ్లు ఇవ్వాలి. ప్రతి ఏటా ఇన్ఫెక్షన్ పేరిట వస్తే ఒక్కో షాపు కనీసం రూ.10 వేలు ఇవ్వాల్సిందే. ప్రతి షాపును ఐదేళ్లకోసారి రెన్యూవల్ చేసుకోవాలి. ఇది ఆన్లైన్లో చేసుకోవచ్చు. కానీ దుకాణాన్ని బట్టి కనీసం రూ.25 వేల నుంచి మొదలవుతుంది. షాపుకు రూ.10 వేల వంతున ఇవ్వాలి. ఇదంతా ఆయా ప్రాంతాల వారితో వసూలు చేయిస్తారు. వీలైనప్పుడో నేతలు స్వయంగా క్యాష్ బ్యాగ్ తీసుకుని వెళ్లి సదరు అధికారికి సమర్పించుకుంటారు. అక్కడి కొన్ని వాటాలు ఉంటాయి.

ఇక్కడ కొందరు యూనియన్ నేతలు కూడా ఇష్టంలేని వారిపై దాడులు చేయిస్తారు. అప్పుడు అధికారులు వీరితో చేతులు కలుపుతారు. ఆరు నెలలకు దురాణానికి కొంత మొత్తంలో 2600 దుకాణాల నుంచి సుమారు కోట్ల లో మామూళ్లు వస్తాయని అంచనా, ఇన్ స్పెషన్ పేరిట ఏడాదికి వసూలు చేసేది 2600 దుకాణాల నుంచి సుమారు రూ.2.50 కోట్లు , ఆకస్మిక తనిఖీలు, తప్పులు దొరికినప్పుడు అందనంగా భారీగా వసూలు చేసినట్లు ప్రచారం ఉంది. తిరుపతి జిల్లా పరిధిలో పరిధిలో మెడికల్ షాపులు,అవి కాకుండా అనుపత్రుల్లో కూడా మెడికల్ షాపులు ఉన్నాయి. బ్లడ్ బ్యాంకులు చాలా ఉన్నాయి. జిల్లా ఔషధ నియంత్రాధికారి కార్యాలయంలో ఏడీ, డ్రగ్ ఇన్స్పెక్టర్లు ఉంటారు. ఎవరు ఏ మందులు అమ్ముతున్నారు. నిబంధనల ప్రకారం అమ్ముతున్నారా అనేది పర్యవేక్షించాలి. కానీ సుమారు రెండేళ్లుగా ఔష నియంత్రలు అధికారి కార్యాలయం నుంచి సరైన సమాచారం ఉండడం లేదు. నెలవారీ ఎన్ని శాంపిల్స్ తీశారో.. ఎక్కడ కేసులు పెట్టారో కూడా చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. ఎందుకంటే మామూళ్ల వసూళ్ల చేసుకుంటూ మత్తులో జోగుతున్నారు. రూ.కోట్లు గడిస్తున్నారు. ప్రజలు మాత్రం పెద్దఎత్తున మోసపోతున్నారు.

# 700 గ్రాములు గంజాయి స్వాధీనం... ఇద్దరు అరెస్ట్

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి నాగ మల్లేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ వాసుదేవ చౌదరి ట్యూషన్లే మేరకు మంగళవారం పుత్తూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ, ఈఎస్ టాస్క్ ఫోర్స్ సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పడమల పేట గుంటకట్ట వీధికి చెందిన వల్లెమ్మ తన కుమారుడు దిలీప్ ప్రసాద్‌ల వద్ద నుండి 9600 రూపాయలు విలువైన 700 గ్రాముల గంజాయిని, గంజాయి లావాదేవి లు జరిపిన ఒక మొబైల్ ఫోను స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. తదుపరి విచారణ నిమిత్తం వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఇద్దరు వ్యక్తులపై 2016వ సంవత్సరం ఇదే తరహాలో గంజాయి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ సీఐ మురళి మోహన్ మాట్లాడుతూ పుత్తూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా గంజాయి అమ్మకాలు, సరఫరా, రావా నా గురించి సమాచారాన్ని స్టేట్ కంట్రోల్ నెంబర్ 14405 లేదా 9440902545 హలో ఫోన్ నెంబర్లకు సమాచారం అందించాలన్నారు. గంజాయి సేవించడం వలన మానవ నాడీ వ్యవస్థ దెబ్బతిని తీవ్రంగా అనారోగ్యం పాలవుతారని ప్రజలు అప్రమత్తంగా ఉండి గంజాయి శ్రావణం మానేయాలని ఎవరు బానిసలు కాకుండా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శివప్రసాద్, స్వామినాథన్, హెడ్ కానిస్టేబుల్ రవి, చంద్రశేఖర్, కానిస్టేబుల్ మునిరెడ్డి, దేవిడ్, చిరంజీవి, మెహతాజ్, హారతిలు పాల్గొన్నారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ పవన్ కుమార్



**చౌడేపల్లి రూరల్‌మేజర్ న్యూస్:** ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండలం వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్ సూచించారు బుధవారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎండలో అతి తీవ్రంగా ఉన్నాయి ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు ఎండ తీవ్రతలు అధికంగా ఉన్నందున చిన్న పిల్లలు వృద్ధులు ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు ఎండలు ఎక్కువగా ఉండటంవల్ల నీరు కొబ్బరినీరు పళ్ళ రసాలు ఓ ఆర్ ఎస్ వంటి ద్రవ పదార్థాలను అధికంగా తీసుకోవాలన్నారు వీలైనంతవరకు ఉదయం 11 గంటలు లోపు సాయంత్రం నాలుగు గంటల పైన బయట తిరగాలని ఆయన ప్రజలకు సూచించారు.

## రాస్ వృద్ధాశ్రమల అన్నదాన కార్యక్రమం



**కార్వేటినగరం( మేజర్ న్యూస్):** పుత్తూరు మండలం రాచపాలెం గ్రామం చెందిన కీర్తిశేషులు డాక్టర్ గోపాల్ రాజు రంగమ్మ కుమారుడు రిటైర్డ్ ఐఎఎస్ శ్రీనివాసరాజు ఇతను తెలంగాణ గవర్నమెంట్ లో అడ్వైజర్ గా పనిచేస్తున్న 60వ జన్మదిన సందర్భంగా రాస్ వృద్దులకు వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు గోపి సూపర్వైజర్ ప్రకాష్ వృద్దులు పాల్గొన్నారు.

## ఇల్లు కాలిపోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ప్రభుత్వ విప్



**: కార్వేటినగరం( మేజర్ న్యూస్):** కార్వేటినగరం పెద్ద హరిజనవాడ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన విజిలయ్య , ధనమ్మ పూరీలు పూర్తిగా కాలిపోయింది విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ ఇంటి వద్దకు చేరుకొని వాళ్లకి ప్రభుత్వం ద్వారా అనేక విధాలుగా ఆదుకుంటామని 10,000 రూపాయిలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు చంగల్రా యాదవ్, బీసీ సెల్ నాయకుడు రవి యాదవ్, మాజీ ఉపాధ్యక్షులు రవికుమార్, చిత్తూరు జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వరరాజు, చంగల్ రాయలు, సోమశేఖర్, మురళి సంధాని, రాజా యోనా తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర్ల ఐక్యత వర్ధిల్లాలి

**చౌడేపల్లి రూరల్‌మేజర్ న్యూస్:** పుంగనూరు నియోజవర్గ వడ్డెర కుటుంబ సభ్యులు ఈ రోజూ



అనగా 02/04/2025 బుధవారం చిత్తూరు జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు రవిరాజు సు పుంగనూరు నియోజకవర్గ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం జనరల్ సెక్రెటరీ డీజే కుమార్ సి చిన్నప్ప మర్యాదపూర్వకంగా కలసి సన్మానించి వడ్డెర్ల డిమాండ్లను ఎస్టీ జాబితా క్వారీలపై పూర్తి హక్కు మైనింగ్ రాజకీయంగా సామాజికంగా అన్ని రకాల వడ్డెర్లకు సంబంధించి హక్కును కల్పించాలని కూటమి ప్రభుత్వాన్ని కోరడం జరిగింది .

## శివయ్య సేవలో పెనుగొండ పీఠాధిపతి సరస్వతి స్వామీజీ



**శ్రీకాళహస్తిఅర్జున్ మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు పెనుగొండ క్షేత్ర పీఠాధిపతులు శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి స్వామీజీ బుధవారం విచ్చేశారు. వారికి దేవస్థానం అధికారులు స్వాగతం పలికి శ్రీ జ్ఞానప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఫోటో పీఠాధిపతికి స్వాగతం పలుకుతున్న దేవస్థానం అధికారులు

## రేఖల చేను గ్రామంలో కొనసాగుతున్న పోలీస్ పికెటింగ్



**రామచంద్రపురం మేజర్ న్యూస్ :** భూపతి రెడ్డి పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసిన నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బుధవారం కూడా గ్రామంలో పోలీసులు పికెటింగ్ కొనసాగిస్తున్నారు. గ్రామంలో వీధులలో పోలీస్ బలగాలు తిరుగుతూ గుంపులు గుమి కుడకుండా చర్యలు చేపట్టారు. ఎటువంటి దాడులకు పాల్పడిన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని శిక్షణ అధికారి ఐపిఎస్ హేమంత్ హెచ్చరించారు.

## అమీర్ షావలి దర్గాకు ధూపహారతుల సామాగ్రిని అందించిన కిన్నెరబ్యాంగిల్స్ బ్రదర్స్

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట హాజరత్ అమీర్ షావలి దర్గాకు 25వేల రూపాయలు విలువచేసే దీపాధూప హారతుల సామగ్రిని కిన్నెర బ్యాంగిల్స్ అధినేత షేక్ సుల్తాన్ వారసులు ఇమ్రాన్ ,సోయల్ ,తాజుద్దీన్ లు బుధవారం దర్గా ముజావార్లు సుబాన్ కు అందించారు.

# చంద్రన్న ప్రభుత్వం లో ఉవ్వెత్తున ఎగసి పడుతున్న అభివృద్ధి.. సంక్షేమం

### - ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



**పిచ్చాటూరు మేజర్ న్యూస్:** గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం లో ఉవ్వెత్తున అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలౌతుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. బుధవారం ఎమ్మెల్యే సత్యవేడు మండలంలో పర్యటించి పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉదయం 10 గంటలకు సత్యవేడు మండలం దాసుకుప్పం చేరుకొని కొత్తగా నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. తదుపరి ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించే పశువుల త్రాగునీటి తొట్టెలు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధి హామీ పని ప్రదేశాలలో కూలీలకు త్రాగునీరు, నీడ వసతి, ప్రథమ చికిత్స పెట్టె వంటి వసతులు కల్పించాలని ఉపాధి అధికారులు, సిబ్బందికి సూచించారు. అనంతరం 11 గంటలకు సత్యవేడు చేరుకుని కోటమిట్ట, పోలీస్ క్వార్టర్స్ ల వద్ద నూతనంగా నిర్మించిన సిసి రోడ్లు లను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. చివరగా 12 గంటలకు సత్యవేడు లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ పనిముట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.తమ ప్రభుత్వం రైతులను అన్నీ విధాలుగా ఆదుకుంటుందని, అన్నదాతల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే ఆదిమూలం పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు సత్యవేడు మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ ఆవిర్భావం వేడుకలు - బిజెపి నేత కోలా ఆనంద్.

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో



ఏప్రిల్ 6 వ తేదీ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలని నియోజకవర్గం పరిధిలో బిజెపి నేతలు, కార్యకర్తలకు రాష్ట్ర కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ దిశానిర్దేశం చేశారు. జాతీయ పార్టీ ఆదేశాలు మేరకు ఆరోజున బేరివారి మండపం కూడలి వద్ద పార్టీ ఆవిష్కరణ చేయడం జరుగుతుందని, అనంతరం పట్టణంలో కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించ బడునని తెలిపారు. ఏప్రిల్ 6 ఉదయం ప్రతి కార్యకర్త ఇంటిపై పార్టీని ఎగుర వేయాలని కోలా ఆనంద్ పిలుపునిచ్చారు. అదేవిధంగా ఏప్రిల్ 11 జ్యోతిరావు పూలే జయంతి. 14వ తేదీన బీ ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి పుష్పాంజలి ఘటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలోని కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఉరుసు ఏర్పాట్లపై నాయుడుపేట సీఐ బాబి సమీక్ష

**నాయుడుపేట, మేజర్ న్యూస్ :** నాయుడుపేటలోని హాజరత్ అమీర్ షావలి 74వ ఉరుసు ఈ నెల 3,4,5వ తేదీల్లో జరపాలని దర్గా కమిటీ నిర్ణయించింది. గత 9సంవత్సరాల నుంచి అనివార్య కారణాలతో ఉరుసు జరపలేదని, టీడీపీ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యే విజయశ్రీ చొరవతో మళ్లీ ఉరుసు చేయాలని కమిటీ సభ్యులు నిర్ణయించారు. శాంతి భద్రతా దృష్ట్యా అర్బన్ సీఐ బాబి కమిటీ వారితో బుధవారం సమీక్షించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేస్తున్నట్లు తెలియజేశారు. ఆయన వెంట సిబ్బంది తదితరులు ఉన్నారు.



## అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం



**పూతలపట్టు మేజర్ న్యూస్:** పూతలపట్టు గ్రంథాలయ శాఖ అధికారి శ్రీ రవీంద్రబాబు గారి ఆధ్వర్యంలో శ్రీకె.నాధముని తెలుగు ఉపాధ్యాయులు, శ్రీ జి కృష్ణమూర్తి తెలుగు ఉపాధ్యాయులు. అతిథులుగా గ్రంథాలయంలో అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం ఘనంగా జరుపడం జరిగింది పుస్తకాలను గురించి చక్కగా వివరించారు ప్రతి ఒక్క విద్యార్థి పుస్తకాలను నేస్తాలుగా చేసుకుని విజ్ఞానాన్ని సంపాదించాలని తద్వారా అత్యున్నత స్థాయి లో అధికారులుగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని చెప్పడం జరిగింది. అందరి విద్యార్థుల చేత పుస్తకాలు ఇచ్చి చదివించారు ఈ కార్యక్రమం లో గ్రంథాలయం అధికారి రవీంద్ర బాబు జిల్లా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, నాధముని, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై పోరాడండి... మీకు అండగా నేను ఉంటా

### - మాజీ సీయం జగన్ తో కామిరెడ్డి భేటీ

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు మాసాలు అవుతున్న ప్రజలకు చేసింది ఏమీ లేదు.దుర్మార్గమైన పాలన ద్వారా తీవ్రమైన ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నారు.అన్ని వ్యవస్థల్లో అవినీతి పెచ్చుమీరుతుంది.కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు అందడం లేదు.కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల ప్రజలందరికి అందేవిధంగా ప్రజా సమస్యలపై పోరాడండి మీకు అండగా నేను ఉంటా నంటూ మండలంలోని వైసీపీ నేతలకు మాజీ సీయం వై.యస్ జగన్ మోహన్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వైసీపీ నేతలు తాడేపల్లి లోని వై.యస్ జగన్ మోహన్ రెడ్డి నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. మాజీ ఎన్‌డిసిసిబి చైర్మన్ కామి రెడ్డి సత్యనారాయణ రెడ్డి నియోజకవర్గంలో ఉన్న పలు రాజకీయ విషయాలను మాజీ సీయంతో చర్చించారు.అనంతరం ఎన్నికల్లో వైసీపీ విజయం కోసం కష్టపడి పనిచేసిన నేతలను అధినేత జగన్ కు పరిచయం చేశారు.ఈ సందర్భంగా వై.యస్ జగన్ మండల వైసీపీ నేతలతో ఆప్యాయంగా మాట్లాడారు.వారిని భుజం తట్టి ప్రోత్సహిం చారు.వైసీపీ కోసం మీరు చేసే ప్రతి కష్టానికి గుర్తింపు ఉంటుందంటూ భుజం తట్టారు.ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు ఒబ్బు వెంకటరత్నం, వైసీపీ యువజన విభాగ అధ్యక్షులు ఓడూరు వినోద్ రెడ్డి, నాయకులు శ్రీపురం మునిరాజ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూములు కాపాడుకునే బాధ్యత మీకు లేదా

**- జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నరసింహులు**

**పుంగునూరు మేజర్ న్యూస్:** పట్టణంలోని రహదారులు భవనాలు శాఖ ఆఫీసు లో బుధవారం బిజెపి నాయకులు అయుబ్ ఖాన్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నరసింహులు తమ నాయకులతో కలసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీకు ప్రభుత్వ ఆస్తులు కాపాడుకోవాల్సిన బాధ్యత అధికారుల మీద ఉందా లేదా రహదారులు భవనాల శాఖకు సంబంధించిన అనేకమైన భూములు ఆక్రమణలకు గురి అవుతున్నాయని ఈ భూముల విలువ కోట్ల రూపాయలు ఉంటాయని గతంలోనే రోడ్డు ప్రక్కన ఉన్న ఆక్రమణలకు గురవుతున్న భూములను పరిశీలించి నిరసన వ్యక్తం చేసిన పత్రికల్లో ఎలక్ట్రానిక్ మీడియాలలో కథనాలు వచ్చిన ఇప్పటికి కూడా అధికారులు నిమ్మకి నీరెక్కినట్లు వ్యవహరిస్తున్నారన్నారు ఇదే విధంగా సంబంధిత అధికారులు ఆక్రమణలకు గురి అవుతున్నరహదారులు భవనాల శాఖకు సంబంధించిన భూములకు కంచెలు ఏర్పాటు చేయకపోతే బిజెపి నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు .

## పెన్షన్ డబ్బుతో పరారైన షేక్ షహిదుల్లా పై తీవ్రంగా ఖండించిన సత్యవేడు వైసిపి ఇంచార్జ నూకతోటి రాజేష్

**సత్యవేడు మేజర్ న్యూస్:** శ్రీ షేక్ షహిదుల్లా, పశు సంవర్ధక శాఖ సహాయకులు, రైతు సేవా కేంద్రం, కాలమనాయుడు పేట, సత్యవేడు మండలం వారు పలుమార్లు తన విధులకు అనధికారంగా గైర్హాజరు అవుతూ, రైతుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేయడం,సదరు ఉద్యోగి ఈరోజు కాలమనాయుడుపేట సచివాలయం పరిధిలో 63 మంది సామాజిక పింఛను దారులకు పంపిణీ చేయాల్సిన ? 2,63,000 మొత్తం సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ డబ్బులను పంపిణీ చేయకుండా విధులకు హాజరు కాకుండా పింఛను మొత్తాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపణలు ఉన్న నేపథ్యంలో అతనిపై చార్జెస్ ఫ్రేం చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఈ నేపథ్యంలో సత్యవేడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నూకతోటి రాజేష్ బిరేంద్ర తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## చలివేంద్రాలను వినియోగించుకోవాలి-ఎస్సై

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వేసవి నుండి రక్షించుకోవడానికి నీరు సమృద్ధిగా త్రాగాలని వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన వెదురుకుప్పం లోని మహాభారతం సమీపంలో మూడు కూడలిలో చలివేంద్రాన్ని వెదురుకుప్పం పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. బాటసారులు, ద్విచక్ర వాహనదారులు, ప్రజలు చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని ఎస్సై కోరారు. చలివేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా వడదెబ్బ నుండి రక్షించుకోవచ్చునని తెలిపారు.



## ఉద్యోగాలు ఇవ్వాలని ఆందోళన

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**మండలంలోని శిరసనంబేడు స్టీల్ పరిశ్రమ దగ్గర ఆ గ్రామ యువత ధర్నా చేపట్టారు.చదువుకున్న స్థానిక యువతకు పరిశ్రమలో ఉద్యోగాలు ఇవ్వడం లేదని మండిపడ్డారు.బయట వారికీ ప్రాధాన్యం ఇవ్వడం సరికాదన్నారు.రెకమండేషన్ తో కాకుండా ప్రతిభ ఆధారంగా స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని వారు కోరారు.



## 12 వ పిఆర్సిని ఏర్పాటు చేయాలి.. 30 మధ్యంతర భృతి ప్రకటించాలి

**- ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్ ఎన్. మణిగండన్ డిమాండ్**

**- కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయుల ధర్నా**



**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఉద్యోగ ఉపాధ్యాయుల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 12వ పిఆర్సిని ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ( ఫ్యాప్టో ) ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఫ్యాప్టో చైర్మన్ ఎన్. మణిగండన్ మాట్లాడుతూ విద్యారంగంలో పాఠశాల విద్యను విధ్వంసం చేసిన జిఓ నెంబర్117 ను రద్దు చేయాలనే డిమాండ్ ఉపాధ్యాయుల నుండి ఉవ్వెత్తున వస్తోందన్నారు. సంబంధిత జిఓను రద్దు చేసేందుకు రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం అంగీకరించడం హర్షణీయమన్నారు. అయితే జిఓ నెంబర్ 117 అమలుకు ముందు ఉన్న తెలుగు మీడియం, మైనర్ మీడియంలను పునరుద్ధరించుటకు ఈ ప్రభుత్వం అంగీకరించకపోవడం బాధాకరమన్నారు. నూతన జాతీయ విద్యా విధానంలో సైతం స్థానిక భాషలో బోధన చేయాలని సూచించినా, తెలుగు భాష ఆత్మాభిమానం పునాదిగా ఏర్పడిన ప్రభుత్వం సైతం తెలుగు మీడియం రద్దుకు కంకణం కట్టుకోవడం ఆందోళనకరమైన విషయంగా అభివర్ణించారు. యాక్టివ్ జిల్లా డిప్యూటీ సెక్రటరీ జనరల్ మదన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు, వారి విధి నిర్వహణలో నిమగ్నమై పనిచేయడానికి ఇన్ని ఆర్థికపరమైన అడ్డంకులు ఉన్నాయన్నారు. జీవిత చరమాంకంలో సగ భాగమైపోయిన పెన్షన్ కుటుంబ అవసరాలకు సరిపోక... మరోవైపు అధికమవుతున్న వైద్య ఖర్చులతో పెన్షనర్లు నూతన పిఆర్సి, డిఎల ప్రకటన కోసం ఎదురు చూస్తున్న పరిస్థితి వస్తోందన్నారు. ఇన్ని ఇబ్బందుల మధ్య ఇటు ఉద్యోగ జీవితాన్ని, అటు కుటుంబ పోషణను అధికమించలేక తమ ఆవేదనను, ఆందోళనను ప్రభుత్వానికి తెలియజేయాలని రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు చిత్తూరు కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతోందన్నారు. ఫ్యాప్టో రాష్ట్ర నేతలు గంటా మోహన్, జీవీ రమణలు మాట్లాడుతూ... సిపిఎస్, జిపిఎస్ లను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ మెమో నెంబర్ 57 ద్వారా పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. 12వ పిఆర్సికి కమీషన్ ను వెంటనే నియమించాలని, అప్పటిలోగా 30 శాతం మధ్యంతర భృతి ( ఐఆర్ ) చెల్లించాలన్నారు. ప్యాప్టో నేత ఎం కిరణ్ కుమార్ మాట్లాడుతూ ... ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న 3 కొత్త డిఎలను విడుదల చేయాలని, 11 వ పిఆర్సీ బకాయిలను, పాత డిఎ బకాయిలను, సరెండర్ లీవు బకాయిలను, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. 70 సంవత్సరాల వయసు దాటిన పెన్షనర్లకు 10 శాతం, 75 నుంచి 80 సంవత్సరాలు వయస్సు నిండిన పెన్షనర్లకు 15 శాతం అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ ను అమలు చేయాలన్నారు. ఏపీటీఎఫ్ నేత ముక్తార్ అహ్మద్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ యాజమాన్యంలో కారుణ్య నియామకాలు, స్థానిక సంస్థలలో పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను తక్షణమే చేపట్టాలని, కలెక్టర్ పూల్ ద్వారా వెంటనే పోస్టింగ్ లు ఇవ్వాలని కోరారు.

ప్రభుత్వ, పంచాయితీ రాజ్ ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ కు సంబంధించి 72, 73, 74 జిఓలను అమలు చేయాలన్నారు. ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగు మాధ్యమాన్ని కూడా సమాంతరంగా కొనసాగించేలా చర్యలు చేపట్టాలన్నారు. గత పోరాటాల సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరారు. అనంతరం జిల్లా రెవిన్యూ అధికారి మోహన్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. కాగా ఈ ధర్నా కార్యక్రమంలో ఫ్యాప్టో సెక్రెటరీ జనరల్ జి మునీర్ రెహమాన్, చైర్మన్ బి రామమూర్తి, ప్రతినిధులు ఎ మునాఫ్, ఎం సోమశేఖర్ నాయుడు, బి మోహన్ యాదవ్, లక్ష్మీపతిరెడ్డి, బర్కత్సా, జ్యోతిరామ్, సుధాకరరెడ్డి, జనార్ధనరెడ్డి, రెడ్డప్పనాయుడు, మునెప్పమొదలి, రెహనాబేగం, యువరాజ్, ఎస్పీ బాషా, ప్రసన్నకుమార్, పార్ధసారథి, హేమచంద్రారెడ్డి తో పాటు జిల్లా వ్యాప్తంగా 300 మందికి పైగా ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## కార్పొరేషన్ రుణాలను సకాలంలో చెల్లించాలి

**బుచ్చినాయుడు కండ్రిగ మేజర్ న్యూస్:** సిఐఎఫ్, బ్యాంకు లోన్, శ్రీనిధి ,పిఏ ఈజిపి, పిఎం ఎఫ్ఎంఈ, పిఎంఎం ఎస్ వై తో పాటు ఇతర కార్పొరేషన్ రుణాలను వ్యక్తిగత రుణాలను తీసుకుంటున్న మహిళలు సకాలంలో చెల్లించాలని సప్తగిరి బ్యాంక్ మేనేజర్ వెంకటరమణ బుధవారం తెలిపారు ఐకెపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 20 25, 20 26 ఆర్థిక సంవత్సరంలో మహిళ సంఘాలు ఆర్థిక రుణాలు, జీవనోపాదులను తయారుచేయు విధానాలపై రెండవ రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది ఏపిఎం మునయ్య మాట్లాడుతూ మండలంలోని సమైక్య సంగం సభ్యులందరూ రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంకులో పరపతిని పెంచుకోవాలని



తెలిపారు రుణాలకు కావలసిన మహిళలు ఐ కె.పి కార్యాలయంలోని సీసీలను కలిసి రుణాలు పొందవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో సీసీలు వెంకటరత్నం, వీర జనప ఫీల్డ్ ఆఫీసర్ భరత్ అకౌంటెంట్ హిమ గిరిజ తదితరులు పాల్గొన్నారు.



## కంటి వైద్య శిబిరంకు విశేష స్పందన

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**మండలంలోని చాగణం లలితమ్మ భాస్కర్ రావు మెమోరియాల్ ట్రస్ట్ నందు ట్రస్ట్ అధినేత చాగణం గౌరి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేషమైన స్పందన లభించింది.తిరుపతి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి వారు ట్రస్ట్ నందు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.దీని ద్వారా 39 మంది కంటి రోగులకు ఆపరేషన్ లు 40 మందికి ఉచితంగా కంటి అద్దాలను అందచేశారు.

## ఎమ్మెల్సీ నాగబాబుకు ఎమ్మెల్యే ఆరణి అభినందనలు

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ గా బుధవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని విజయవాడ లోని అసెంబ్లీ కమిటీ హాలుల్లో ప్రమాణస్వీకారం చేసిన కొణిదల నాగబాబు కు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అభినందనలు తెలిపారు. జనసేన ప్రధాన కార్యదర్శి గాను వ్యవహరిస్తున్న నాగబాబు మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆయన ఆకాంక్షించారు.



## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రపురం మండలంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని శిక్షణ అధికారి ఐపిఎస్ హేమంత్ అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ యువత మద్యం, గంజాయి వంటి వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. తాగి వాహనాలను నడిపితే పదివేల ఐదు వందల రూపాయలు జరుమాన విధిస్తామన్నారు. రెండవసారి పట్టుబడితే జైలు శిక్ష తప్పనిసరి అని హెచ్చరించారు. మండలంలోని ఏ ప్రాంతంలోనైనా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.



## డాక్టర్ చంద్రశేఖర్‌కు ఉగాది పురస్కారం

**శాంతీపురం, మేజర్‌న్యూస్:** మూగ జీవాలకు వైద్య సేవలు అందించడంలో విశిష్ట సేవలందించిన రాళ్లబుడుగూరు పశు వైద్య శాల డాక్టర్ చంద్రశేఖర్ ఉగాది పురస్కారం అందు కున్నారు. ఉగాది పర్వదినాన రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో విజయవాడలో ఏర్పాటు చేసిన ఉగాది పురస్కార సభలో రాష్ట్ర పశు సంవార్ధక శాఖ సంచాలకులు దామోదర నాయుడు చేతుల మీదుగా విశిష్ట సేవా పురస్కారాన్ని అందు కున్నట్టు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పశు సంరక్షణలో తన సేవలు గుర్తించి పురస్కారం అందించిన ఉన్నత అధికారులకు దన్యవాదాలు తెలుపుతూ ఈ పురస్కారం మరింత భాధ్యత పెంచిందని పాడీరైతులకు తన సేవలు అందించడంలో మరింతగా కృషి చేస్తానని చెప్పారు.



## బియ్యం గోడౌన్ పరిశీలించిన తహసీల్దార్

**పూతలపట్టు మెజర్ న్యూస్:** పూతలపట్టు మండల కేంద్రంలోని ప్రభుత్వ బియ్యం గోడౌన్‌ని





బుధవారం తాసిల్దార్ రమేష్ బాబు పరిశీలించారు. పూతలపట్టు గోడౌన్ నుండి పెనుమూరు. ఐరాల. పూతలపట్టు మండలాలకి రేషన్ సరుకులు సరఫరా చేస్తారు. బియ్యం కార్డుకు ఇచ్చే రేషన్ బియ్యాన్ని నిత్యవసర వస్తువుల రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలకు అందించే రాగి పిండి.బెల్లం.వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గోడౌన్ తహసీల్దార్ రమేష్ బాబు,అధికారి పూజిత తదితరులు పాల్గొన్నారు.

### భూ సమస్యలు పరిష్కరిస్తే ప్రజలు

## గ్రీవెన్స్‌కి ఎందుకు వస్తారు..?

**రీ సర్వే అర్జీల పరిష్కారంలో ఇంత నిర్లక్ష్యమా**

**రెవెన్యూ సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం**

**యాదమరి, మేజర్‌న్యూస్:** గ్రామస్థాయిలో భూ సమస్యలు పరిష్కరిస్తే జిల్లాలో నిర్వహించే గ్రీవెన్స్కు మండలం నుండి ప్రజలేందుకు అధిక సంఖ్యలో వస్తారని రెవెన్యూ సిబ్బందిపై జిల్లా కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం యదమరి తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. రీ సర్వే అర్జీలు పరిష్కారంలో ఇంత నిర్లక్ష్యమా ఇలాగైతే కుదరదు చర్యలు తప్పవని హెచ్చరించారు. రెవెన్యూ శాఖ కీలకమైందని ప్రజలు ఎంతో నమ్మకంతో పరిష్కార నిమిత్తం వచ్చే బాధితులకు సమస్యను బట్టి అప్పటికప్పుడే పరిష్కరించే అంశాలపై చొరవ చూపాలని వివాదాలకు సంబంధించి ఇరు పార్టీలతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నిర్ణీత గడువులోపు, వెబ్ లాండ్ క, మోటేషన్స్, సమస్యల నిమిత్తం అందే దరఖాస్తులను ఆధారంగా క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం పరిష్కరించాలన్నారు.

రీ సర్వేలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించ డంలో ఎందుకింత నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని విలేసర్వేర్స్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సర్వే పెండింగ్ అర్జీలను పది రోజుల్లోపు పూర్తి చేయాలన్నారు. పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతిస్తూ సత్వరం అర్జీదారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాల న్నారు. రెవెన్యూ గ్రామాల వారీగా సంబంధిత విఆర్ఓ లతో రెవిన్యూ సమస్యలపై అందిన అర్జీలను ఎంతవరకు పరిష్కరించారు. ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయి. అవి ఎప్పట్లోగా పరిష్కరిస్తారని అడిగి వివరాలు తెలుసుకున్నారు. గ్రామ సచివాలయాలు వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్స్ విధిగా ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సచివాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

### వ్యవసాయం, ఉద్యాన రంగం, పశుసంవర్ధక శాఖ, మత్స్య శాఖలను

## జిల్లాలో ఉన్నత స్థానంలో నిలపండి

**నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు తప్పనిసరిగా పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వ్యవసాయం, ఉద్యాన రంగం, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ వంటి రంగాలలో జిల్లాను ఉన్నత స్థానంలో నిలిపేందుకు సంబందిత శాఖ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరము నందు జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌తో కలిసి జిల్లాలో వ్యవసాయం, ఉద్యాన శాఖ, మత్స్య శాఖ, పశుసంవర్ధక శాఖ, పకృతి వ్యవసాయం తదితర వ్యవసాయ అనుబంధ శాఖల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధశాఖల అధికారులు తమకు కేటాయించిన లక్ష్యాలను అందిపుచ్చుకొని నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసి రాష్ట్రంలో జిల్లాకు ప్రత్యేక గుర్తింపు లభించేలా ప్రగతిపథంలో నిలపాలన్నారు. 30 రకాల విత్తనాలను కలిపి ఎకరాకు 10 కిలోల చొప్పున తయారు చేసిన ప్రీ - మాన్సూన్ డ్రై సోయింగ్ విత్తనాలు భూమిలో చల్లితే నేల సారవంతమై ఎరువు వాడకం తగ్గి దిగుబడి పెరుగుతుందని తెలిపారు. చీడపీడలు ఉధృతి తగ్గి నీటి నిల్వ శాతం పెంచుతుందని తెలిపారు. జిల్లాలోని రైతులందరూ ఈ " ప్రీ - మాన్సూన్ డ్రై సోయింగ్" వేసి ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలన్నారు. 2025-26 సంవత్సరానికి సుమారుగా 40 వేల ఎకరాలలో విత్తనాలను పంపిణీ చేసి నాటించాలని తెలిపారు. లోతు జలాలలో వేటాడే సముద్రపు రొయ్యల ఉత్పత్తులను పెంచడం కోసం పడవలను సబ్సీడీ మీద పంపిణీ చేసేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సముద్రపు నాచు ఉత్పత్తి పెంచే దిశగా రైతులకు సబ్సీడీ మీద అవగాహన కల్పించాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద రొయ్యల చెరువు వద్ద కాలువలు, వ్యర్థ జాలాల కాలువల పూడికతీత అప్రోచ్ రోడ్ తదితర పనులను పూర్తి చేసేలా చూడాలని తెలిపారు. రొయ్యల చెరువుల కట్టల పునరుద్దరణ మైనర్ ఇరిగేషన్ ట్యాంక్ లు, చెరువుల యొక్క లోతు తదితర పనులను కూడా ఉపాది హామీ పథకం క్రింద పనులు పూర్తి కావాలని తెలిపారు. జోన్ తో సంబంధం లేకుండా ఆక్వా రైతులకు యూనిట్ కి 1.50 విద్యుత్‌ని రాయితీతో అందించేలా చూడాలన్నారు. ఉద్యానవన శాఖ ద్వారా ఒక్క మామిడి పంటలే కాకుండా కొత్తగా ఇతర పంటలను వేసేందుకు రైతులకు అవగాహన కల్పించుటలో కృషి చేయాలన్నారు. ఇతర పంటలు డ్రాగన్ ఫ్రూట్, అవకాడో, వంటి పంటలకు అనుకూల పరిస్థితులు కల్పించి జిల్లాలో ఔత్సాహిక రైతులు సాగుచేసేలా ప్రోత్సహించాలన్నారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి జిల్లాలో 10 వేల ఎకరాలను సాగుకు యోగ్యమై సాగులోలేనటువంటి భూములను గుర్తించి బహువార్షిక పశుగ్రాసాలు పథకం ద్వారా సాగులోకి తీసుకొచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో పాడి పశువుల కొనుగోలు కోసం రుణ సహాయం కోసం ఎదురుచూసే రైతులను గుర్తించి ఎల్.డి.ఎం, డి.ఆర్.డి.ఏ పి.డి, సమన్వయము చేసుకొని రుణాలను మంజూరు చేయుటకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద రావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథ రామిరెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగరాజు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవికుమార్, జిల్లా పకృతి వ్యవసాయ అధికారి షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

## ఆటిజం సకాలంలో గుర్తిస్తే వాటి లక్షణాలను తగ్గించవచ్చు

**ఎస్ఆర్ పురం మేజర్‌న్యూస్:** ఆటిజం సకాలంలో గుర్తిస్తే దాని లక్షణాలను తగ్గించవచ్చు అని ప్రధానోపాధ్యాయులు మోహన్ అన్నారు బుధవారం ఏప్రిల్ రెండవ తేదీ ప్రపంచ అటిజం అవగాహన దినోత్సవం సందర్భంగా ఎస్ఆర్ పురం భవిత కేంద్రంలో అటిజం తోపుట్టిన పిల్లలకు ఒంటరిగా ఉండటానికి ఇష్టపడతారు.. వీరు అందరితో కలిసే విధంగా అందరూ కృషి చేయాలని తెలియజేశారు అలాగే ఆటిజం ఉన్న పిల్లలకు రోజు ఫిజియోథెరపీ చేస్తే కొంత మెరుగు పడవచ్చని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఐఈ ఆర్ పి ఉపాధ్యాయురాలు అరుణ ఉపాధ్యాయుడు చరణ్ పాల్గొన్నారు.



## తిరుపతి పర్యాటక ప్రాంత మాస్టర్ ప్లాన్ కొరకు ప్రణాళికలను తయారు చేయ్యండి

**అన్ని పర్యాటక ప్రదేశాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు సంబందిత అధికారులు కృషి చేయాలి**

**కళ్యాణి డ్యాం నందు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయుటకు ప్రణాళికలు తయారు చేయాలి**

**జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి పర్యాటక ప్రాంత మాస్టర్ ప్లాన్ కళ్యాణి డ్యాం నందు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయుటకు ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారమ సాయంత్రం స్థానిక కల్లెక్టరేట్ లో ని సమావేశ మందిరం నందు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌తో కలిసి జిల్లా టూరిజం కౌన్సిల్‌పై సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయడం కోసం, తిరుపతి టూరిజం మాస్టర్ ప్లాన్ తయారీ కోసం వివిధ శాఖల నుండి సమాచార సేకరణ తర్వాత ప్రణాళిక బద్దంగా మాస్టర్ ప్లాన్ త్వరితగిటిన తయారు చేయాలన్నారు. పలు పర్యాటక ప్రదేశాలలో రోడ్లు, త్రాగు నీరు, టాయిలెట్స్, మొదలగు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కల్యాణి డ్యాం పర్యాటక అభివృద్ధి కోసం జాయింట్ సర్వే చేసి అటవీ, ఇరిగేషన్, రెవెన్యు, పర్యాటక శాఖ సమన్వయంతో మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని తెలిపారు. చంద్రగిరి కోటలో లైట్‌షో వీలైనంత త్వరగా ప్రారంబించాలన్నారు. పర్యాటక ప్రదేశాలలో విడతల వారీగా ప్లాస్టిక్ నివారణ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ డైరెక్టర్ టూరిజం రమణ ప్రసాద్, జనార్దన్‌రెడ్డి, శాఖాధికారులు పాల్గొన్నారు.

